ANDHRA BHOOMI
SECUNDERABAD ANDHRA PRADESH
Reg. H. 309.
Phone: Editorial—72127, Office—Three Lines—72126.

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

ఆంధ్రభూమి చందా రేట్లు

	స్థానిక ఏజంటు ద్వారా	పోస్టు ద్వారా	విమానం ద్వారా
ఒక నెలకు	3–75	4–35	4–90
మూడు నెలలకు	11–00	13–00	14–50
అర్ధ సంవత్సరానికి	21–50	25–50	28–50
సంవత్సరానికి	42–00	50–00	56–00

వివరాలకు : సర్క్యులేషన్ మేనేజర్, "ఆంధ్రభూమి" సికింద్రాబాద్, (ఆం.ప్ర.)

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
1967 ఏప్రిల్ 1 నుంచి

స్టాండర్డ్	249 చెం.మీ. వరకు చెం.మీ. కి	3–00
కాంట్రాక్టు	250 చెం.మీ. 12 నెలలకు	2–00
కంపెనీ టెండర్లు, కోటేషన్లు,		4–00
కంపెనీ అర్థవార్షిక నివేదికలు	(సర్ చార్జీ అదనం)	

వివరాలకు : అడ్వర్టైజ్‌మెంట్ మేనేజర్ "ఆంధ్రభూమి" సికింద్రాబాద్ (ఆం.ప్ర.)

సంపుటి : 9 సంచిక 24 * సికిందరాబాద్ 26—10—1968 శనివారం * 6 పేజీలు : 12 పైసలు

కేంద్రసిబ్బందికి 6 నుండి 11 రూపాయల మేరకు డి.ఎ. హెచ్చింపు

సవరించిన కరువుభత్యం గతనెల 1 నుండి అమలులోకి వస్తుందని అధికార ప్రకటన

న్యూఢిల్లీ, అక్టోబర్ 25

కేంద్ర ప్రభుత్వం తమ సిబ్బంది కరువు భత్యాన్ని పెంచుతున్నట్టు నేడు ప్రకటించింది. కరువుభత్యం హెచ్చింపు గత నెల 1వ తేదీ నుండి అమలులోకి వస్తున్నదని కేంద్ర ప్రభుత్వం నేడు ప్రకటించినది.

4.19 రూపాయల మేరకు నెలవారి వేతనాలు పొందేవారి ఆయా స్థాయిని అనుసరించి 6 నుండి 11 రూపాయల వరకు అదనపు కరువు భత్యం లభిస్తుంది.

అతి కనిష్ఠపు 12 నెలలకు ధరల సూచి పెరుగుదల 205 నుండి 215 పాయింట్లకు పెరిగిన దృష్ట్యా కరువుభత్యాన్ని ప్రభుత్వం పెంచినది.

కరువుభత్యం హెచ్చింపువల్ల కేంద్రానికి ఖర్చు 31 కోట్ల రూపాయల మేరకు పెరుగుతుంది.

కొత్తగా కరువుభత్యం సవరణ 1967 నవంబర్ 1 నుండి అమలులోకి వచ్చినది.

జీవనవ్యయ సూచి 12 నెలల కాలంలో సగటున 10 పాయింట్లు పెరిగినప్పుడల్లా కరువుభత్యాన్ని సవరించాలన్న గజేంద్రగడ్కర్ కమిషన్ సిఫార్సు పురస్కరించుకొని ప్రభుత్వ ఈ నిర్ణయం తీసుకొన్నది.

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఈ నిర్ణయం రీత్యా కేంద్రోద్యోగులకు లభించే కరువుభత్యం ఇక మీదట ఈ దిగువవిధంగా ఉంటుంది.

వేతనం	ప్రస్తుతపు డి.ఎ.	హెచ్చింపు	సవరించిన డి.ఎ.
110 రూ లోపు	65	6	71
110 నుండి 150 రూ లోపు	91	7	98
150 నుండి 210 రూ లోపు	114	8	122
210 నుండి 400 రూ లోపు	137	9	146
400 నుండి 450 రూ లోపు	150	10	160
450 నుండి 499 రూ లోపు	153	11	164

భాభా అణుశక్తి సంస్థ డైరెక్టర్ హెచ్. ఎల్. నేత్రావాలా, కేంద్ర గురుత్వాకర్షణ శాస్త్రవేత్త ముఖ్యమంత్రికి అణుశక్తి పనులు జరుగుతున్న దృశ్యం.

499 రూపాయల వరకు వేతనం పొందే వారికి మాత్రమే సదుపాయం

4 రాష్ట్రాల్లో మధ్యాంతర ఎన్నికలు ఫిబ్రవరి 9 నాటికి ముగింపు

10వ తేదీ నుండి వోటులెక్కింపు ప్రారంభం: రెండు రోజుల్లో ఫలితాల ప్రకటన

న్యూఢిల్లీ, అక్టోబర్ 25 (పిటిఐ)

పంజాబ్, హర్యానా, ఉత్తర ప్రదేశ్, బీహార్, రాజస్థాన్ రాష్ట్రాలలో మధ్యాంతర ఎన్నికలు వచ్చే ఫిబ్రవరి 9 నాటికి పూర్తవుతాయి.

ఎన్నికల ఫలితాలను తదుపరి రెండు రోజులలోగా అర్థరాత్రి ప్రకటిస్తారు.

పంజాబ్, హర్యానాలలో ఫిబ్రవరి 9 తేదీ ఒక్కరోజునే పోలింగు జరుగుతుంది. ఉత్తరప్రదేశ్ బీహార్ రాష్ట్రాలలో 8, 6, 7, 9 తేదీలలో రాజస్థాన్ రోజులపాటు జరుగుతుంది.

పంజాబ్, హర్యానా ఎన్నికలు ఫిబ్రవరి 9 నాటికి పూర్తవుతాయి.

రాజస్థాన్ ప్రస్తుత అసెంబ్లీ వచ్చే మార్చి 12 తేదీలో ముగుస్తుంది. అ రాష్ట్రంలో ఫిబ్రవరి 67 తేదీలలో పోలింగ్ జరుగుతుంది.

ఈ రాష్ట్రాల ప్రధాన ఎన్నికల అధికారులను సంప్రతించిన మీదట చీఫ్ ఎలక్షన్ కమిషనర్ శ్రీ సేన్‌వర్మ ఈ తేదీలను ప్రకటించారు.

ఆయా రాష్ట్రాల గవర్నర్లు అసెంబ్లీ ఎన్నికలకు వచ్చే జనవరి 12 తేదీన అధికారపూర్వకంగా ఉత్తర్వులు జారీ చేస్తారు.

నామినేషన్లకు తుదిగడువు జనవరి 8. నామినేషన్ పరిశీలన జనవరి 9. ఉపసంహరణకు జనవరి 11 వరకు గడువు ఉంటుంది.

రాజస్థాన్ రాష్ట్రంలో ఓట్లు లెక్కింపు ఫిబ్రవరి 10 తేదీన ఒకేసారిగా ప్రారంభమై 11వ తేదీన పూర్తవుతుంది.

ఎన్నికల కాలాలు వరుసగా మంత్రిమండలి ఫిబ్రవరి 14తో ముగిస్తుంది.

ఒక రాష్ట్రంలో ఎన్నికల ఫలితాల ప్రభావం మరో రాష్ట్రంపై పడనియ్యకుండా ఎన్నికల సంఘం తగిన చర్యలు తీసుకుంటుందని ఎన్నికల కార్యక్రమాన్ని అనుగుణంగా ఎన్నికల కార్యక్రమాన్ని కూడా నిర్ణయించినట్టు శ్రీ సేన్‌వర్మ వివరించారు.

వరదనిరోధక పనులపై కేంద్ర ప్రభుత్వ పరిశీలన

పాట్నా, అక్టోబర్ 25 (పి. టి. ఐ)

బీహార్ వరద బాధితుల పట్ల ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. భారతదేశంలోని అన్ని ప్రాంతాల ప్రజలు బీహార్ వరద బాధితులకు సహాయం చేయగలరని అన్నారు.

వరదలను పూర్తిగా నిరోధించడం సాధ్యం కాదని శ్రీమతి గాంధీ అన్నారు అయినప్పటికీ బీహార్, ఉత్తర బెంగాల్‌లో వరద నిరోధక పథకాలను గూర్చి సంబంధిత వర్గం పరిశీలిస్తుందని ఆమె అన్నారు ఢిల్లీకి బయలుదేరే ముందుగా విలేకరులతో మాటాడుతూ శ్రీమతి గాంధీ యీ విధంగా అన్నారు

వరదలు వచ్చేముందుగా తగు హెచ్చరికలు చేయడానికిగాను ప్రత్యేక కేంద్రాల ఏర్పాటు ప్రతిపాదనకూడా పరిశీలనలో ఉన్నదని శ్రీమతి గాంధీ అన్నారు. వంటలు 60 వంతులవరకు దెబ్బతిన్న ప్రాంతాలలో రుణాలు, విత్తనాలు పంపిణీ చేయడానికి తాము ఏర్పాటు చేస్తున్నామని ఆమె చెప్పారు.

వరదలవల్ల పంటలు బాగా దెబ్బతిన్నాయని ఆమె చెప్పారు.

లోపాలను గుర్తించడానికి కారణాలపై దర్యాప్తు జరుగుతున్నదని శ్రీమతి గాంధీ అన్నారు.

ఇలాంటి సమస్యలపై ఎన్నిసమస్యలపై పార్లమెంటులో చర్చించుకోవచ్చునని ప్రధాని ఒక ప్రశ్నకు సమాధానమిచ్చారు.

ప్రధాని ఢిల్లీకి రాక

న్యూఢిల్లీ, అక్టోబర్ 25 (పిటిఐ)

పశ్చిమ బెంగాల్, బీహార్ వరద ప్రాంతాలను సందర్శించి ప్రధాని ఇందిరాగాంధీ నేడు మధ్యాహ్నం ఇక్కడికి తిరిగి వచ్చారు.

విశాఖపట్నం కోస్తాకు నేడు తుఫాను

మద్రాసు, అక్టోబర్ 25 (పి. టి. ఐ)

బంగాళాఖాతంలో నిన్నటి నుండి ప్రారంభమైన తుఫాను రేపుఉదయం వరకు విశాఖపట్నం వద్ద ఆంధ్ర సముద్ర తీరం దాటవచ్చు.

మీనంబాక్కం వాతావరణ పరిశోధక కేంద్రం ప్రకటన ప్రకారం తుఫాను ప్రభావం కొద్దిప్రాంతాలకు మాత్రమే పరిమితమై ఉంటుంది

వచ్చే రెండురోజులు సముద్రతీర ప్రాంతంలో భారీవర్షాలు కురువవచ్చు.

శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పు పశ్చిమగోదావరి జిల్లాలలో వాతావరణం సూచనప్రకారం అయా జిల్లాలకు లెక్కలు హెచ్చరించినట్టు వైదాలాలు వాతావరణ పరిశోధక కేంద్రం తెలియజేసింది.

సిడ్నీనగరం చుట్టూ అగ్నిజ్వాలలు

సిడ్నీ, అక్టోబర్ 25 రాయిటర్

సిడ్నీ పరిసరాలలో పొదలు ఉటు కోవడం అనే గాలికి వ్యాపించి చుట్టూ మంటలు లేచాయి. 400 ఇళ్ళకు ప్రమాదమేర్పడిన స్థలానికి సైనిక దళాలను తరలించారు మూడు ఇళ్ళు తగలబడి కాలిపోయి అయినాయని మంటలను చల్లార్చుతున్నాయని అగ్నిమాపక దళం ప్రకటించింది.

రెండవరోజు 10 మంది ఎస్.జి.వోలు సరిహద్దుదీక్ష

వంటులవారి కార్యక్రమం నేడు సమాప్తి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 25

రాష్ట్ర ఎస్ జి వోలు ఇక్కడ సచివాలయం ఎదుట జరుపుతున్న మూడు రోజుల వంటులవారి నిరాహారదీక్ష కార్యక్రమంలో నేడు రెండవరోజున పదిమంది ఉద్యోగులతో కూడిన కొత్త బృందం ఉదయం మొదలు 24 గంటల నిరాహారదీక్ష సాగిస్తున్నారు.

నేడు దీక్షపాగిస్తున్నవారిలో ఎస్ జి వోల సంఘ నగరశాఖ ప్రతినిధులు ఉన్నారు నగరశాఖ కార్యదర్శి శ్రీ ఎస్.వి అంజనేయులుకూడా వారిలో ఒకరు.

కర్నూలు, చిత్తూరు, విజయవాడ, మచిలీపట్నం కేంద్రాలలో ఎస్ జి వోలు వంటులవారిగా నిరాహారదీక్ష కొనసాగిస్తున్నారని ఇక్కడకు అధికారికంగా అందిన వార్తలు తెలుపుతున్నాయి జిల్లాలలో ఎక్కడా కూడా అవాంఛనీయ సంఘటనలు జరిగినట్టు వార్తలు లేవు.

రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు ప్రారంభించిన ఈ ఆందోళన విజయవంతం కావాలన్న ఆకాంక్ష వెలిబుచ్చుతూ విధాన సభలో ప్రతిపక్షనాయకుడైన శ్రీ గౌతు లచ్చన్న, శాసన సభ్యుడు శ్రీ డి. రత్నసభాపతి ఇతరులు సంఘాలని ఎస్.జి వోల సంఘాధ్యక్షుడు శ్రీ ఎ శ్రీరాములు ప్రతిపక్ష నేతతో చర్చించారు నిరాహారదీక్ష కార్యక్రమం రేపు పొద్దోటికి ఎస్ జి వోల సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ సి. సత్యనారాయణ జాయింట్ కన్వీనర్ సహిస్తారని అధికారికంగా ప్రకటనలో చెప్పారు

ఎస్ జి వోల కోర్కెలను బలపరుస్తున్న నగర కేడీయూపియన్ కార్మికుల సంఘం నాయకులు సంఘీభావం ప్రదర్శనకు రేపు వారోజు నిరాహారదీక్ష సాగించడానికి నిశ్చయించుకున్నారని శ్రీ శ్రీరాములు చెప్పారు.

వంటులవారి నిరాహారదీక్ష కార్యక్రమం సమాప్తి సందర్భంగా రేపు సాయంత్రం 6 గంటలకు సారస్వత పరిషత్ హాలులో ఎస్ జి వోల సమావేశం జరుగుతుందని అధ్యక్షుడు ప్రకటించారు.

రాష్ట్రఉద్యోగులకు కూడ డి.ఏ హెచ్చింపులని అపీల్ విజ్ఞప్తి

హైదరాబాద్, అక్టోబర్ 25

కేంద్ర భారత ప్రభుత్వ ఉద్యోగ ధరల సూచిలో 10 పాయింట్లు పెరుగుదల దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం కరువుభత్యం హెచ్చింపుచేయడం తెలంగాణ కాన్ఫెడరేషన్ అధికారుల సంఘం అధ్యక్షుడు శ్రీ కె. అమోస్ కిడో ప్రకటనలో హర్షం ప్రకటించారు

రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు కూడా అదేవిధంగా కరువుభత్యం హెచ్చింపులాలని అయన ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డికి విజ్ఞప్తి చేశారు.

రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు న్యాయం చేయడానికి నిర్మాణ పనుల డిపార్టుమెంటు ఛీఫ్ సెక్రటరీ శ్రీ ఎం. టి రాజు ఈ అభ్యర్థనను పరిశీలించి ఆమోదించాలనికూడా అయన కోరారు.

అస్సామ్‌లో కలరావల్ల 177 మంది మృతి

షిల్లాంగ్, అక్టోబర్ 25 పి. టి. ఐ.

అస్సామ్‌లోని గోల్పారా జిల్లాలో కలరావల్ల 177 మంది మృత్యువాతపడ్డారని అస్సామ్ ఆరోగ్య సంస్థ శ్రీ సి ఎస్ రావు నేడు ప్రకటించారు

రోగనిరోధక ప్రయత్నాలు సాగుతున్నాయని, పరిస్థితి ఇప్పుడు అదుపులో ఉందని అయన అన్నారు.

ట్రబ్షేవ్‌తో స్వరణ్ సింగ్ సమావేశం

మాస్కో, అక్టోబర్ 25 (రాయిటర్)

భారత రక్షణ మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి బ్రెజ్నేవ్‌ను నేడు కలుసుకొని, ఆయనతో చర్చలు జరిపారు.

వారిద్దరి మధ్య చర్చలతో ఏయే విషయాలు ప్రస్తావనకు వచ్చాయో తెలియడం లేదు

సోవియట్ అధికారులతో చర్చలకు నిన్న వచ్చిన భారత రక్షణ ప్రతినిధి వర్గానికి నాయకుడైన శ్రీ స్వరణ్ సింగ్ బ్రెజ్నేవ్‌తో జరిపిన చర్చలలో పాకిస్తాన్‌కు రష్యాయంత్రాల సరఫరావల్ల భారతదేశం వ్యక్తపరచిన తమ తెలియచేసినట్టు భావిస్తున్నారు

స్వరణ్ సింగ్—బ్రెజ్నేవ్ చర్చలకు సోవియట్ రక్షణ మంత్రి మార్షల్ గ్రెస్కోతో కూడా హాజరైనారు.

విదేశాంగ శాఖ దౌత్య పదవులలో మార్పులు?

న్యూఢిల్లీ, అక్టోబర్ 25 (పిటిఐ)

వచ్చే వారంలో విదేశాంగశాఖలోని దౌత్య పదవులలోను ముఖ్యమైన మార్పులు జరుగనున్నాయి.

విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ రాజేశ్వర దయాళ్ పదవీ విరమణ చేయడంలో శ్రీ టి. ఎన్ కౌల్ వచ్చే నెల 7న ఆ పదవి చేపడుతారు.

కాశ్మీర్ హోంమంత్రి శ్రీ డి.పి. ధార్ మధ్యప్రదేశ్‌లో భారతరాయబారిగా నియమించబడ్డారని, ప్రస్తుతం ఆ పదవిలో ఉన్న శ్రీ కేవల్‌సింగ్ ఢిల్లీలో శ్రీ కౌల్ నిర్వహిస్తున్న కార్యదర్శి పదవిలో నియమితులు కానున్నారని తెలుస్తున్నది.

పశ్చిమబెంగాల్ శాసనసభ్యుడు శ్రీ కె. కె. భట్టాచార్య ప్రతినిధిగా ఉన్న శ్రీ జి పార్థసారథిని విదేశాంగ వ్యవహారాలలో ప్రధానికి తోడ్పడే దుకాణ ప్రత్యేక పదవిలో నియమించమన్నట్లు తెలుస్తున్నది.

గోవా ఎ. ఐ. సి. సి. సమావేశంలో మద్యనిషేధంపై కూలంకష చర్చ

ప్రధాన కార్యదర్శి డాక్టర్ శర్మ వివరణ

పానాజి అక్టోబర్ 25 [పిటిఐ]

గోవా ఎ ఐ సి సమావేశంలో ఒక రోజు పూర్తిగా మద్యనిషేధం సమస్యపై చర్చకు కేటాయించినట్టు ఎ ఐ సి సి ప్రధాన కార్యదర్శి డాక్టర్ శంకర్ దయాళ్ శర్మ నేడు వెల్లడించారు.

గాంధీ శతజయంత్యుత్సవాలు, విదేశ వ్యవహారాలు ఆరక విధానాలపై, కొన్ని అధికార తీర్మానాలపై కూడా ఆ సమావేశంలో చర్చ జరగగలదని ఆయన చెప్పారు.

అనధికార తీర్మానాలలో శ్రీ భూతిమిశ్రా సమర్పించిన ఆర్థికాభివృద్ధి తీర్మానానికి ప్రభుత్వసానుభూతి లభించనదని ఆయన తెలిపారు.

గోవా నాయకులు ఎ.ఐ.సి.సి.లో సభ్యత్వములేని కాంగ్రెస్ ఎం.పి.లను కూడా ఆహ్వానించాలని నిర్ణయించినట్టు ఆయన తెలిపారు. వారిసంఖ్య సుమారు 300 వరకు ఉంటుందన్నారు.

మద్యనిషేధ సమస్యపై గోవాలో చర్చజరపడం విదూరంగా లేదా అని ప్రశ్నించగా డాక్టర్ శర్మ ప్రజాస్వామిక పద్ధతిలో అన్నిరకాల అభిప్రాయాలను పరిశీలించవలసి ఉంటుందని సమాధానమిచ్చారు. "ఇదొక సమస్య నిజానికి మేమే నిర్ణయము తీసుకోలేము, తీర్మానం వెళ్లుతుందో లేదో తెలియదు కాని, ఎ.ఐ.సి.సి. గనుక ఏ నిర్ణయమైనా కాంగ్రెస్ ప్రభుత్వాలకు మట్టుకే వర్తిస్తుందనడం సమంజసమని" అన్నారు.

గోవాలో మద్యనిషేధం అమలులో లేకపోవడం కాంగ్రెసేతర ప్రభుత్వం అధికారంలో ఉండటం మూలంగా మద్యనిషేధాన్ని వ్యతిరేకించే వారిఅభిప్రాయం బలంగా వెల్లడికావచ్చునని డాక్టర్ శర్మ అన్నారు.

గోమాంతక్ పార్టీ విలీన ప్రతిపాదన లేదు

గోవాలో అధికారపక్షమైన మహారాష్ట్రవాది గోమాంతక్ పార్టీ కాంగ్రెస్‌లో విలీనమయ్యే ప్రతిపాదన లేదనిని ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ డాక్టర్ శర్మ చెప్పారు.

గోవాలోసహజపరిస్థితి ఉన్నదని తుల్యారని డాక్టర్ శర్మ చెప్పారు. ఎ.ఐ.సి.సి. సమావేశాలు నిర్వహించేందుకు డాక్టర్ శర్మ గోవా కాంగ్రెస్‌కు అభినందించారు. గోవా అంత చిన్న రాష్ట్రానికి కాంగ్రెస్ కమిటీవారి, పైగా అధికారంలో లేని సమయంలో ఎ.ఐ.సి.సి సమావేశాలు నిర్వహించి కార్యక్రమం చేపట్టి ఉండలేదని అయన అన్నారు.

ఈ సమావేశాలకు మూడు లక్షల రూపాయలు ఖర్చు అగలదని అయన అంచనా వేశారు సమావేశాలకు 500 మంది ప్రతినిధులు, 60 మంది విదేశ ప్రముఖులు హాజరవుతున్నారు.

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ నవంబర్ 4వ తేదీనాడు మధ్యాహ్నం 4 గంటలకు సమావేశమవుతుంది నవంబర్ 5 రెండవ తేదీలలో ఎ.ఐ.సి.సి. సమావేశాలు జరుగుతాయి నవంబర్ 5వ తేదీ సాయంత్రం బహిరంగసభ జరుగుతుంది ప్రధాని ఇందిరాగాంధీ బహిరంగసభలో ప్రసంగిస్తారు.

ఆర్థిక సంవత్సరం మార్పు విషయంలో నిర్ణయం వాయిదా

న్యూఢిల్లీ, అక్టోబర్ 25 (యు ఎన్ ఐ)

ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుండి నవంబరుకు మార్చాలని పరిపాలనా సంస్కరణల సంఘం చేసిన సిఫార్సుపై నిర్ణయాన్ని కేంద్రమంత్రివర్గం వాయిదా వేసింది.

ఆర్థిక మంత్రిత్వశాఖ యథాతథ పరిస్థితిలో ఈ సూచనకు అనుకూలాభిప్రాయం తెలియచేసింది

ఖరీఫ్ పంట అంచనా పరిస్థితి స్పష్టంగా అవుతుంది కాబట్టి నవంబరు కాకుండా జనవరి 1 నుండి ఆర్థిక సంవత్సరం ప్రారంభించాలని కొందరు మంత్రులు సూచించారు.

అహమదాబాద్‌లో బస్ చార్జీల హెచ్చింపు

అహమదాబాద్, అక్టోబర్ 25 (పిటిఐ)

అహమదాబాద్ నగర, పరిసరాలలో సిటీబస్ చార్జీలను హెచ్చిస్తూ గుజరాత్ ప్రభుత్వం అధికారికంగా ప్రకటన జారీచేసినది. ఈ పద్ధతిని నగరమున్సిపల్ కార్పొరేషన్ అర్బన్ లోకల్ బాడీలలో ఉన్నవి.

బస్ చార్జీల హెచ్చింపు ఫలితంగా 12 నుండి 15 లక్షలదాకా అదనపు రాబడి వస్తుంది.

అస్సామ్ సరిహద్దులో పాక్ సైనిక సంచలనం

గారో కొండలు, గోల్పారా జిల్లాలలో పాకిస్తానీలు దుండగాలు జరుపున్నట్టు అధికారి ప్రకటన

షిల్లాంగ్ అక్టోబర్ 25 (పి.టి.ఐ)

అస్సామ్‌కు ఆనుకొనిఉన్న నీట్లైట్ జిల్లాలో ఆయుధధారులు బలాలు తూర్పు పాకిస్తాన్ వెంబడించినది,

తూర్పుపాకిస్తాన్‌లోని సైనిక సిబ్బందికి పిలుపులను రాసి వారిగిడ్యూటీలో చేరవలసిందని ఆదేశాలు జారీఅయినట్టు అధికార ప్రతినిధి తెలిపారు సుమారు ఆరువాలాలుగా విరిహార్గ జిల్లాలో పాకిస్తాన్ సైనిక సంచలనం అధికమైనదని అయన వివరించారు.

సైనికదళాల మద్దతుతో పాకిస్తాన్ పౌరులు అస్సామ్ సరిహద్దు ప్రాంతాలలో అతిక్రమణలు, బందిపోటు దొంగతనాలు, లూటీలు హత్యలు పశువుల అపహరణలు, బలప్రయోగంతో పంటలు కొల్లగొట్టడంవంటి దుష్కృత్యాలు కొనసాగిస్తున్నారు. గారో కొండలు, గోల్పారా జిల్లా సరిహద్దుప్రాంతాలలో ఇట్టి దుష్కృత్యాలు హెచ్చుగా సాగుతున్నట్టు అయన పేర్కొన్నారు.

పెక్కు కేంద్రాలలో రెవిన్యూ నివాసులు విధ్వంసకార్యక్రమాలు, గెరిల్లాయుద్ధ పద్ధతులలో మిలిటరీ తరహా బాగా విధ్వంసాలకు, పాకిస్తానీయులకు శిక్షణ ఇస్తున్నట్టు గ్రహించడమైనదని అయన అన్నారు.

విజయ సేల్స్ ఎంపోరియం

(హోల్ సేల్ అండ్ రిటేల్ క్లాత్ మర్చంట్స్)

కపూర్‌చంద్ బిల్డింగ్స్ మొదటి అంతస్తు.

బ్లాక్‌టవర్ ఎదుట, సుల్తాన్ బజార్, హైదరాబాదు

పూర్వాభిమానాన్ని పురస్కరించుకొని ప్రారంభోత్సవం

తిలకించుటకు దయచేయ గోరుచున్నాము

శనివారం 26-10-1968 తేదీ

ఉ: 9-00 నుండి రాత్రి 7-30 వరకు

దయచేయండి

(B.A.P.)

పంచాంగం

శనివారం అక్టోబర్ 26

శ్వస్తిశ్రీ చాంద్రమాన శోభకృత్ సంవత్సర, శారదీయ శుక్ల పంచమి ఉదయం గం. 11-29 నిం॥ వరకు. తర్వాత షష్ఠి మూల పాయంత్రం గం 5-58 నిం॥ వరకు తర్వాత పూర్వాషాఢ పక్షం సౌమ్య. త్రం గం. 4-26 నిం॥ వరకు గం. 5-58 నిం॥ వరకు.

ఉదయము వ్యాపారసంబంధ విషయములకూ, ప్రయాణములు, ఉద్యోగ ప్రయత్నములకూ, స్త్రీకార్యలేపనకూ, శ్రీకారంగ సంబంధ విషయములకూ, గృహనిర్మాణమందు మార్పులకూ శుభము.

మధ్యాహ్న పాయం సమయములు పశ్రీత ప్రయత్నములకూ శుభము కాదు. బహిరంగ సభలు, ప్రయాణములు, ఉద్యోగ ప్రయత్నములు, స్త్రీకార్యలేమము, వ్యాపారపు చర్చలు, గృహములు, భూములు కొనుగోలు చేయుట శుభఫలితములు నియలావు.

వ్యాపారరంగం— వెండి బంగారములు, యథాతథముగా నుండును. మూలికలు, మూలిగింజలు, ప్రత్తి, జనపనార, స్టాకులు మేల్లు ధరహెచ్చును.

ఆంధ్రభూమి

శనివారం 26 అక్టోబర్ 1968

కాలం మార్పును గుర్తించని ఆరాధకులు

దైవందినజీవితంలో గాంధీజీఅశయాలను, సిద్ధాంతాలను, కాంగ్రెస్ కార్యకర్తలు అనుసరించాలిగాని తీర్మానాలు, సదస్సులు "సెమినార్"లు మొదలైనవాటివల్ల ఫలితంఉండనేరదని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి తన అభిప్రాయాన్ని వ్యక్తీకరించారు. రాజధానిలో గాంధీజీ శతజయంతిఉత్సవాల సమాప్తి సన్నివేశంలో ప్రసంగిస్తూ తన భావనల సారాంశాన్ని వెల్లడించారు.

గాంధీజీ మరణించి రెండుదశాబ్దాలు గడిచాయి అంతకు పూర్వం పరిణామములను ప్రసాదించకపోయినా రెండు దశాబ్దాల లోనూ జాతి జీవనవిధానంలో పోల్చుకోలేనంత మార్పువచ్చింది. 1947 నుండి క్రిందటిసంవత్సరం జరిగిన జనరల్ ఎన్నికలవరకూ మొత్తం దేశాన్ని అన్నిస్థాయిలలోనూ కాంగ్రెస్ పార్టీ పరిపాలించింది.

ఆందోళనారంగంలో కృషిచేసినవారు అకస్మాత్‌గా పరిపాలకులైనారు. 1937-39 సంవత్సరాలమధ్య, అందులో కొందరు పరిమితమైన పరిధిలో ప్రభుత్వ నిర్వహణానుభవాన్ని గడించినా, ఆపాటి అనుభవం, పూర్తిబాధ్యతను చేబట్టి విజయవంతంగా ముందుకుసాగడానికి చాలదు ఆర్థిక, రాజకీయ రంగాలలో మున్నెన్నడూ ఊహామాత్ర పరిచయమైనా లేని కొత్త సమస్యలు కొల్లలుగా ఎదురైనవి గాంధీజీసిద్ధాంతాలకు ఆశయాలకు,— అగ్నిపరీక్ష వచ్చింది

దేశవిభజన ఉన్మత్త హింసాకాండకు దారితీసింది అదొక విషాదఘట్టం. అధికసంఖ్యలో ముస్లిములు పాకిస్తానుకు వలస వెళ్లారు అక్కడి హిందువులు ఇక్కడికి వలసవచ్చారు ఉద్రేకాలు పెరిగిపోయాయి. దారుణ మారణహోమంలో రెండు వర్గాల వారూ కలిపి లక్షలకుపైగా బలియైనారు.

ముప్పది సంవత్సరాలపాటు గాంధీజీప్రబోధించిన అహింసా సిద్ధాంతానికి దారుణమైన అగ్నిపరీక్ష జరిగింది ఇంచుమించు అదేసమయంలో కాశ్మీర్ సమస్య వచ్చిపడింది భారత, పాకిస్తాన్ దేశాల సైన్యాలు కాశ్మీర్ లో యుద్ధానికి తలపడ్డాయి. రక్తపాతం అనివార్యమైంది అది రెండవ అగ్నిపరీక్ష.

వాటినుండి పేటవరకూ వందలకొలదీ సమస్యలు వచ్చిపడుతున్నవి

ప్రారంభంలో నెహ్రూ—పటేల్ జంట జాతీయప్రభుత్వ రథానికి సారథ్యం వహించింది. ఉభయులూ మహోన్నతులు. ఇరువురిమధ్యా సామ్యం స్వల్పాతిస్వల్పం. రాజకీయపరంగా ఒకరిది ఖేచరీమార్గం. మరొకరిది వేలబారునడక. ఐతే,— యిరువురూకలిసి రాజకీయసుస్థిరతను అమోఘంగా సాధించారు సర్దార్ పటేల్ అధికారంలోఉన్నది నలభై మాసాలు. అంత స్వల్పవ్యవధిలో ఆయన సాధించిన మహత్తరవిజయాలు దేశచరిత్రలోనే మున్నెన్నడూ లేనివి.

నవభారతనిర్మాణంలో పటేల్ నిర్వహించిన అనన్యభూమికను భావి చరిత్రకారులు విధిగా సువర్ణాక్షరాలతో లిఖిస్తారు

తదనంతరం పాలనాధికారం సంపూర్ణంగా పండిత నెహ్రూ నిర్వహించారు రాజకీయ సుస్థిరతను ఆయన కాపాడగల్గారు. ఐతే, అడుగడుగునా సమస్యలు తలయెత్తాయి. గాంధీజీ ఆదర్శాలూ, సిద్ధాంతాలూ — ఏమిటి? చెక్కుచెదరని చేసేవారితో హేతుయుక్తంగా వాదించడం అసాధ్యం.

శతాబ్దాలనుండి పరపాలనలో క్రమిపోయినదేశాన్ని ఆధునిక యుగంలోనికి తీసుకురావడమెలాగ? ఆ సమస్య అహరహమూ పండిత నెహ్రూను వేధించింది. దేశం పారిశ్రామికంగా బలపడాలి, భారీ పరిశ్రమలను నెలకొల్పాలి గాంధీజీ ఆర్థిక సిద్ధాంతాలు ఎంతవరకూ తోడ్పడతాయి? ఒకవంక కుటీర పరిశ్రమలు, చేతివృత్తులు గ్రామీణవ్యవసాయసమృద్ధి ఖాదీఉత్పత్తి మొదలైన ఆర్థికసిద్ధాంతాలు; మరొకవంక భారీపరిశ్రమలు, బ్రహ్మాండమైన ఉక్కు కర్మాగారాలు అణుశక్తి ఉత్పత్తి, దేశరక్షణకుకావలసిన ఆయుధాల ఉత్పత్తి కర్మాగారాలు పెట్రోలజీ సైన్సు పరిశోధనసంస్థలు; — వీటన్నింటినీ సమన్వయపరచడమెలాగ?

ఎటూ తేల్చుకోలేని పండితనెహ్రూ— అన్నివర్గాలనూ సంతృప్తిపరచడానికి ప్రయత్నించారు అధికార రాజకీయాల అవసరాలనిమిత్తం రాజీపడుతూవచ్చారు. ఆయన మనస్సూ, హృదయం సోషలిస్టునమాజనిర్మాణంకోసం తహతహలాడాయి కాని, విప్లవాత్మకమైన ఆర్థికవిధానాన్ని అనుసరిస్తే, సవాతన గాంధేయవాదులు రభస లేవదీస్తారు కర్తవ్యమేమిటి?

పండితనెహ్రూ అక్కడే విఫలమైనారు. తత్ఫలితమే మిశ్రమ ఆర్థికవిధానం — అనగా ప్రయివేటురంగం, పబ్లిక్ రంగం— అని రెండ మాత్రమేకాదు ఇటు తభలీనూలు వడకడం, ఇటు అణుశక్తి ఉత్పత్తి మధ్యలో చేతివృత్తులవారి చేతివిగ్రహము నుంచి ఎన్నో ఉన్నాయి అన్నిటినీ పోత్సహించడంవల్ల ఆర్థికవిధానం ముందుకు పోగలేక, వెనుకకు పోలేక,

—అడ్డపీతనడక నడిచింది నెహ్రూజీ కుంటువడింది

గాంధీజీ ఆశయాలంటే ఏమిటి? చదువరులూ, గాంధీజీ చెక్కుచెదరని కులూ తుమిస్తే, "నిర్మాణకార్యక్రమం" అనేది కేవలం ప్రతివిధానంవంటిది. ఆర్థికప్రగతికి అది తోడ్పడదు

నేడు గాంధీజీగనుక జీవించిఉంటే, భారీపరిశ్రమలగురించి ఏమనేవారు? నెహ్రూజీ ఆవశ్యకతగురించి ఎలాంటి అభిప్రాయాన్ని వెలిబుచ్చేవారు? — అఖరికి కుటుంబనియంత్రణ కార్యక్రమాన్ని సమర్థించేవారా?- వ్యతిరేకించేవారా? చాలా "చిన్న"దైన సైన్యంఉంటే చాలునని 1930లో అన్నారు నేడు ఇటుచూస్తే పాకిస్తాన్; అటుచూస్తే చైనా. "చిన్న" సైన్య ఉన్నా, లేకపోయినా ఫలితం ఒకటేగదా?

మన రక్షణశాఖ వ్యయం నానాటికీ పెరుగుతున్నది అట్టి పెరుగుదల గాంధీజీప్రబోధాలకు అనుగుణంగా ఉన్నదా? రెండు అత్యుగ్రరాజ్యాలు ప్రపంచాన్ని పంచుకున్నవి. మన స్వాతంత్ర్యాన్ని రక్షించుకోవడానికి మార్గమేమిటి?

భూస్వామ్య సంస్కరణలన్నారు. వ్యవసాయంపై ఆధారపడేవారందరికూ వ్యవసాయభూములను పంచాలన్నారు అలా పంచారా. లేదా అనేది వేరేవిషయం.— ఇప్పుడేమంటున్నారు? ఆర్థికంగా గిట్టుబాటుకాని రైతులందరూ కలిసి "సహకార వ్యవసాయాన్ని" చేయాలంటున్నారు అనగా అర్థమేమిటి?- ముందుగా భూములను పీలికలుచేసి అందరికూ పంచడం,— అటుతర్వాత వాటికి స్వయంసమృద్ధి ఉండదని గ్రహించి, సహకార వ్యవసాయాన్ని ప్రచారంచేయడం —దేనికి? భారీ భూస్వాములనుండి ఎక్కువపన్నులను వసూలుచేసి, సాంఘిక శ్రేయస్సుకు వినియోగించడానికి వర్గాలులేవా? భారీ పారిశ్రామిక యజమానులున్నారు. వాళ్లవద్ద కోట్లకొలదీ ధనం మూలుగుతున్నది

వ్యవసాయంపై ఆధారపడేవారి సంఖ్యను తగ్గించాలి అదీ నిజమైన ఆర్థికవిప్లవం

జాతీయ అంతర్జాతీయరంగాలలో మన రాజకీయ విధానాలు రూపాంతరం చెందాయి. మన వైదేశికవిధానం విఫలమైనది. గాంధీజీసూత్రాలను అనుసంధించి దానిని విజయవంతం చేయడమెలాగ?

గాంధీజీ ప్రబోధాలను ఆచరణలోకి తీసుకురావాలి— అంటూ నినదించినంతమాత్రాన మన సమకాలీనబాధలు తీరవు ఆ మహితాత్ముని అనుసరించడమంటే మేకపాలు సేవించడం. వేరుసెనగకాయలు భుజించడం మాత్రమేకాదు స్వతంత్రంకోసం పోరాడడంకోసం కొన్ని ఆయుధాలను ఆయన చేబట్టారు రాజ్యతంత్ర నిర్వహణకు అవి ఎంతవరకూ ఉపకరిస్తాయి?

కృతజ్ఞతాపూర్వకంగా శ్రద్ధాంజలి ఘటించడానికీ — విగ్రహారాధనకూ హస్తిమశకాంతర వ్యత్యాసమున్నది.

హరిజనుల ఉద్ధరణకోసం చేసినతీర్మానం అద్భుతంగా ఉన్నది ప్రతినెలా 30వ తేదీన జిల్లాకులు గ్రామాలసాయిలో సమావేశాలు జరపాలని తీర్మానం ప్రతినెలాసమావేశాలుజరిపి హరిజనులనుద్దేశించి — "మీరు హరిజనులు— మీరు హరిజనులు"— అని నొక్కినొక్కి జ్ఞాపంచేస్తూంటే. హరిజనుల ఉద్ధరణ ఎలా సాధ్యమవుతుంది? ఆ విషయాన్ని హరిజనులు మరిచిపోయి తిక్కిన సమాజంలో కలిసిపోవడానికి తగిన వాతావరణం కల్పించాలా?— లేక అనుక్షణమూ జ్ఞాపకం చేస్తూండాలా? —సైకాలజీ తెలిసిన విజ్ఞులు ఆలోచించాలి.

కుమ్మరి వృత్తిలో ఆధునిక పద్ధతుల బోధనకై విజ్ఞప్తి

వెనుకబడిన జాతుల కమిషన్‌కు శాలివాహన సంఘ వినతిపత్రం

కరీంనగర్, అక్టోబర్ 25

కరీంనగర్ జిల్లా శాలివాహన (కుమ్మరి) సంఘం ఎన్నికలు ఇటీవల జరిగినవి. దిగువపేర్కొన్నవారు కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

వీరంకి భూమయ్య అధ్యక్షుడు ఇటికాల రాజయ్య ఉపాధ్యక్షుడు కొలిగరం మల్లయ్య కార్యదర్శి యల్ లక్ష్మీరాజం సహాయ కార్యదర్శి బలాగాని, కొమ్ము కిష్టయ్య పరోక్షుగురు కార్యనిర్వాహక సభ్యులుగా ఎన్నికైనారు.

రాయ్ మనోహర్ పర్వారీ అధ్యక్షతన ప్రభుత్వం నియమించిన వెనుకబడిన జాతుల కమిషన్ ఇటీవల వచ్చినప్పుడు ఈ సంఘం తమ వినతిపత్రం సమర్పించారు.

కరీంనగర్ జిల్లాలో పరిపాలన కుమ్మరి కులుబాలు ఉన్నాయి వీరు అన్నిరంగాలలోనూ వెనుకబడిఉన్నారని ఈ వినతిపత్రంలో వివరించారు.

శాస్త్రీయమైన పద్ధతులతో కుమ్మరి వృత్తిలో కీలకముఖ్యంగా మట్టిలతకు సంబంధించిన పద్ధతులు, బొగ్గుపూసే పద్ధతులు, పాత్రలు రేయు పద్ధతులు కలుగజేసినవి దానికి పరిష్కారం కేంద్రప్రభుత్వం నెలకొల్పవలసిన పరిశ్రమలు ఇవ్వాలని, శాలివీరులోస్థానాలు పోయాయి చాలని ఉద్యోగాలలో రిజర్వేషను ఇవ్వాలని ఈ వినతి పత్రంలో కోరారు

సిరియా, ఇజ్రాయిల్ బలాల మధ్య కాల్పులు

డెమాస్కస్, అక్టోబర్ 25 [రాయిటర్]

యుద్ధ విరమణ రేఖకు ఇరువైపులా ఉన్న సిరియా, ఇజ్రాయిల్ బలాలమధ్య నిన్న అరగంటసేపు కాల్పులు జరిగినవి. తమ పక్షాన ఎవరూ మరణించలేదని సిరియన్ అధికారి తెలిపారు

మెదక్ జిల్లాలో భూసార రక్షణ కార్యక్రమం

సంగారెడ్డి, అక్టోబర్ 25

మెదక్ జిల్లాలో రబీసీజన్ ఎకరాల విస్తీర్ణంలో భూసార రక్షణ కార్యక్రమం అమలుజరుగుతున్నదని అందుకు 2ఎకరాల 60వేలు ఖర్చుకాగలదని ప్రసిద్ధ జాతీయ పత్రికలలో వారాంతపు 170వేల మంది పాఠకులకు ఈ కార్యక్రమంగురించి 1939లో వివరణ జీవనోపాధి కల్పించబడినదని భూసార రక్షణ యోగాధికారి శ్రీ దేవేంద్రరావు తెలియజేశారు.

వ్యవసాయ భూములు వర్షపునీటి వలన కోతకు గురి అవుతున్న పరిస్థితులను పరిశీలించి పరిష్కారాన్ని కనుగొనే నిమిత్తం, 1966-67లో మెదక్ జిల్లాలో ఈ కార్యక్రమం ప్రారంభించడమైనదని 1966-67 సంవత్సరంలో భూసార రక్షణ కేంద్రం శాఖతరం ప్రారంభించి ఏ స్థానిక పనిచేయడమైనదని శ్రీ దేవేంద్రరావు అన్నారు

భూసార భూగర్భజల పరిరక్షణ కార్యక్రమం జరుగుతున్నదని రైతులకు గురించి ఈ కార్యక్రమాల ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని శ్రీ రావు తెలియజేశారు.

ఈ కార్యక్రమం ప్రస్తుతం సంగారెడ్డి జోగిపేట, జహీరాబాద్ మెదక్, సిద్దిపేట తాలూకాలలో సుమారుగా సాగుతున్నది.

జగిత్యాల మునిసిపల్ కౌన్సిల్ కార్యవర్గం ఎన్నికలు

జగిత్యాల అక్టోబర్ 25

జగిత్యాల మునిసిపల్ కౌన్సిల్ ఈ నెల 18వ తేదీన చైర్మన్ శ్రీ కె రామకృష్ణయ్య అధ్యక్షతన సమావేశమై దీనిని పేర్కొన్న వారిని సంవత్సరానికి కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు అని. ప్రకాశ్ రావు, హనుమాండ్ల అంగడి, పి. అలాలు, ఉమిరుల్ హక్.

ఒలింపిక్ హాకీ చరిత్రలోనే మూడవ పర్యాయం ఓటమి

మెక్సికోసిటీ, అక్టోబర్ 25 [రాయిటర్]

పదకొండవ ఒలింపిక్ క్రీడలలో నేడు జరిగిన ఆట ఆరవ స్థానం కొరకు జరిగిన ఒలింపిక్ హాకీపరీక్షలో నేనిన్నటిది మూడవది ఈ పర్యాయం పోటీలలో నేడు భారత హాకీజట్టు ఓడిపోవడం రెండవ పర్యాయం

1960 ఒలింపిక్ హాకీ ఫైనల్స్‌లో భారతజట్టు పాకిస్తాన్‌తో విరోధంగా ఈ పర్యాయం ఆడిలోనే మ్యాచ్‌లో రాజకీయమైనది అపైనన్నిన్న సెమిఫైనల్‌లో ఆస్ట్రేలియాతో ఓడిపోయింది

లండన్ కాంస్య పతకాన్ని మాత్రమే పొందిచుకున్న ఆస్ట్రేలియా జట్టు ఈ పర్యాయం స్వర్ణపతక విజేతలైన భారత జట్టును సెమిఫైనల్స్‌లో ఓడించినది.

యం ఆర్ కృష్ణ వ్యాఖ్య

మరింత నేర్పరులైన హాకీజట్టు చేతిలో ఇండియా ఓడిపోయినదని నిన్నటి ఓటమిపై భారత రక్షణశాఖ ఉపమంత్రి శ్రీ యం. ఆర్. కృష్ణ వ్యాఖ్యానించారు.

1928 ఆమ్స్టర్‌డామ్ పోటీలప్పటి నుండి భారతహాకీజట్టు సెమిఫైనల్స్‌లో ఓడిపోవడం నిన్నటి సెమిఫైనల్ ఇదే రెండవ హాకీజట్టులు నెదుర్కొన్న క్రమక్రమంగా నిరుత్సాహపడ్డ భారత జట్టు తన పూర్వ శ్యామిని నిలబెట్టుకోవడం కష్టమని అభిప్రాయపడ్డారు.

అనంతపురం ఎన్. జి. వోల నిరాహార దీక్ష

అనంతపురం అక్టోబర్ 25

అనంతపురంలో కాలూరా కరువు ఎదురుగా నిర్మించబడిన పదిమంది ఎన్. జి వోలు మొదట దళంగా నిన్న ఉదయం నిరాహారదీక్ష ప్రారంభించారు. రాష్ట్ర జనరల్ అధ్యక్షులు శ్రీ డి యస్. పి. రెడ్డి తిరుపతి వేంకటేశ్వర చిత్రపటానికి పూజలుపుష్పమాలలు వేసారు ఈ సందర్భంలో జరిగిన సభకు జిల్లా ఎన్.జి.వో సంఘాధ్యక్షులు శ్రీ రామమూర్తి నాయుడు అధ్యక్షత వహించారు

మొదటి బట్టలో రామమూర్తి నాయుడు కె.వి. కృష్ణమూర్తి వి ఆర్ గురుస్వామి గంగాధరరావు టి. వాసుదేవ నాయుడు మహబూబ్ సాహెబ్ బాలాజీరావు వి. నిరంజన్ పి. కె. గోపాలకృష్ణ ఉన్నారు.

మానవ హక్కుల ఉల్లంఘన పట్ల యువకుల ఆందోళన

ప్రపంచంలో ప్రతిచోటా కనిపిస్తున్నదని ఉథాంట్ ప్రకటన

లక్సెంబర్గ్, అక్టోబర్ 25 (ఎ.ఎఫ్.పి)

మానవ హక్కుల ఉల్లంఘనపట్ల యువతరం తిరుగుబాటు ఆందోళన ప్రపంచమంతటా కనిపిస్తున్నదని లక్సెంబర్గ్ ప్రధాన కార్యదర్శి ఉథాంట్ అన్నారు.

ప్రపంచ సంస్థ పర్యాటక వార్షికోత్సవ సందర్భంలో ఒక సభలో ప్రసంగిస్తూ నిన్న ఆయన పై విధంగా అన్నారు.

మానవహక్కుల ప్రచార కార్యక్రమం సాగుతున్న ఈ సంవత్సరంలో యువకుల ఆందోళన మరింత ప్రస్ఫుటమైనదని ఆయన అన్నారు.

జగిత్యాల మునిసిపల్ కౌన్సిలర్ శంకరయ్య మరణం

జగిత్యాల, అక్టోబర్ 25

కరీంనగరం జిల్లా జగిత్యాల మునిసిపల్ కౌన్సిలర్ గ్రామముల వర్తకుడు శ్రీ కొత్త శంకరయ్య ఈ నెల 22వ తేదీ మంగళవారము స్వర్గస్థులయ్యారు. గత ఏడు సంవత్సరములనుండి మునిసిపల్ కౌన్సిలర్‌గా నున్నారు. వీరికి ఇద్దరు భార్యలు, పదకొండు బిడ్డలు, నలుగురు కుమారులు కలరు.

ఆర్.డి.వో తహసీల్దార్, డి. యస్. పి. సమితి ప్రసిడెంటు శ్రీ యస్. రాజేశ్వరరావు మునిసిపల్ వైస్ చైర్మన్ శ్రీ కె రామకృష్ణయ్య జగిత్యాల కౌన్సిలర్లు ప్రముఖులు పెక్కురు పాల్గొని వీరి అంత్యక్రియలలో పాల్గొన్నారు వీరి స్మృతిచిహ్నాలు సమాధులు మూసివేయబడినవి.

"ఉదర నిమిత్తం" నాటక ప్రదర్శన

హైదరాబాద్, అక్టోబర్ 25

ఈ నెల 27వ తేదీ గోదేడు పాట్య విద్యాలయ డిప్లమో ప్రథమ సంవత్సరం విద్యార్థి బృందం రవీంద్రభారతి మినీథియేటర్‌లో "ఉదర నిమిత్తం" అనే నాటకం ప్రదర్శించి ప్రేక్షకులకు విందు పెట్టారు. తెలుగు రచయిత శ్రీ రవీంద్ర వారి మిత్ర రచనకు ఇది శ్రీ రక్షపాణి అనువాదం తెలిసి చదివిన శ్రీ చక్రపాణి మూలాన్ని పూర్తిగా అనుకరించారు. ప్రదర్శనలోకూడా యథామాత్యగా వుండడం హృదయక విద్యార్థులు తమ అధ్యాపకుల మార్గదర్శనం అధారంగా తమ నిమిత్తం ప్రదర్శనకు తమ తపనతో ప్రదర్శించారు నటీనటులు అయా పాత్రల స్వభావములను చక్కగా అర్థం చేసుకొని, వాటిని ప్రేక్షకుల ఎదుట ప్రదర్శించగలిగారు

పట్టభద్రులైన ఒక హిందూ యువకుడు, ఒక క్రైస్తవ యువతి ఒక ఇస్లాం వారి పాత్రలలో వారి వారి పాత్రలను చక్కగా నటించడం కోసం కొన్ని భాగ్యాభరణలు గా నటించడం, నవరసాలు వారు సజీవంగా కొన్ని భాగ్యాభరణలు కొనడం దినిలోని యిత్తిన్న అలవాటు విధానాలు మానవిక సంబంధాలు లోనే యువతి నిహారికగా కుమారి లక్ష్మి మంచి పనోన్నైర్యాన్ కాగల నటాయి తిరుగుడు మానవ ముఖ్యగా పాత్ర పోషణ గావించారు. ఇదే దాయగా నటించిన శ్రీ కాశీశ్వరరావులో, ప్రత్యేకత వుంది. వారికంటే విలక్షణమైన స్వప్నత మౌలికత కాన వచ్చాయి అయన కాంక్షగా ప్రదర్శనీయం. రాజన్‌గా శ్రీ అయగోపాల్ నటన చలాకీగా వుంది. పోకడ పోకానిది పాత్రకు తగ పోస్ ప్రేక్షకుల మన్ననలు పొందిన శ్రీ సిహాచ్ శ్రీరాములకు చక్కని నటుడు కాగల అవకాశాలున్నాయి. చివరిగా కుమారి కళ్యాణి ప్రేక్షకులందరిని మెప్పించింది. పెద్దిదపగా శ్రీ జగన్ మోహన్ చారి. పెద్దకుతకాలుగా శ్రీ పదు నాటక విజయానికి తోడ్పడారు బడిపిల్లలుగా కుమారి వసంత, కుమారి ఇందిర నటించారు. దివి స్టేజిమ నెలరుగా శ్రీ ఎ. ప్రభాకరరావు, సహదర్శకత్వం శ్రీ యు. బాలాజీ చేయగర్న ఆధిపత్యం వహించారు. ప్రేక్షకులకు స్వాగతం చెబుతూ నాట్యవిద్యాలయ గౌరవ కార్యదర్శి శ్రీ ఏ ఆర్. కృష్ణ ఈ నాటకం పూర్తిగా విద్యార్థులే నిర్మించి ప్రదర్శిస్తున్నారని. అది వారి శిక్షణలో ఒక భాగమని వివరించారు.

జనవాక్యం

సైదాబాద్‌కు విద్యుచ్ఛక్తి

ఆర్యా!

నగరంలో హైదరాబాద్-సైదాబాదు కాలనీకి ప్రతిరోజు విద్యుచ్ఛక్తి అగిపోవడం అరిగుతున్నది. ఇలా కరెంటు అగిపోవడ మనుదురి మామూలు మంచి అరుగుతున్నది. ఎన్నిసార్లు టెలిఫోను ద్వారా తెలియజేసినా ప్రయోజనం లేకపోతున్నది. నిన్న ఇబాబు అయితా చెప్పారు ఇలా మాటి మాటికి విద్యుచ్ఛక్తి అంతరాయం కలగడానికి కారణమేమిటో తెలియదు. దీనివలన పనులు రేడియో ప్రోగ్రామ్‌లు వినలేకపోతున్నాం. కనీసము ఆదివారమైన పాటలు- నాటికలు, సినిమా శబ్దచిత్రాలైనా వినలేక పోతున్నాం. ఉదయం 6 నుండి సాయంత్రం 6 గంటల వరకు తొక్కుతొక్కారి అగిపోవడం అగుతున్నది

ప్రతిరోజు మాత్రం గ్యారంటీగా 12 గంటల మధ్య 6 గంటల వరకు అగిపోతుంది. అప్పుడప్పుడు రాత్రి సమయంలో కూడా అగిపోతున్నది దీని వలన ప్రజలు దొంగల బెడదల వలన మరి భయపడుతున్నారు. కావున విద్యుచ్ఛక్తి అధికారులు విద్యుచ్ఛక్తి అగిపోకుండా తగు చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నాను.

అందేపాక నరహరి

సైదాబాద్

* * *

నిజామాబాద్‌లో సూపర్ బజార్

ఆర్యా,

అన్ని రంగములందుముందంజవేయుచున్న నిజామాబాద్ పట్టణంలోసూపర్ బజార్ తెరవడము శోచనీయము. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు కొన్ని జిల్లా కేంద్రాలలో సూపర్ బజార్ లు నెలకొల్పినారు. మరికొన్ని చోట సూపర్ బజార్ నెలకొల్పుటకు తగిన చర్యలు తీసుకొనుచున్నారు. కాని నిజామాబాద్ పట్టణం ప్రభుత్వ దృష్టిలోకి రావలేదు

నిజామాబాద్‌లో సూపర్ బజార్ లేనందున ప్రజలకు చాలా ఇబ్బందులుగుతున్నది దుకాణములవారు విధరలు చెప్పినే అధరకు నిమిత్తం పడవలసి వస్తున్నది.

కావున ప్రభుత్వము వారు నిజామాబాద్ పట్టణములో సూపర్ బజార్ నెలకొల్పి ప్రజలు పడే ఇబ్బందులు తొలగించగలరని కోరుచున్నాము.

పి. మోహన్ రెడ్డి

నిజామాబాద్

* * *

మద్య నిషేధం

ఆర్యా!

ఈ సంవత్సరం అక్టోబరు 2వ తేదీ నుండి పూజ్య బాపూజీ శతజయంత్యుత్సవములు ప్రారంభమయినవి. శతజయంతి ఉత్సవ కార్యక్రమములో నిండలగుడిసెలు పరివార ప్రాంతములన్నింటిని పరిశుభ్రముగాఉంచే ఉద్యమం కొనసాగిస్తున్నారు. శతజయంతి సంవత్సరమంతా నిండలకు పక్షులకు, అన్నదానాలు, రోగులకు పండ్లు పంచాలని గాంధీ అభిమానులైన సంఘస్థులకు కాంగ్రెసు వాదులకు మాలిచినప్పాము. పిల్లల విషాటనను నిరోధించడానికి చర్యలు గైకొనాలని, మద్యపానంవలన కలిగే కష్టాలనుగురించి విచారంచేసి సంపూర్ణ మద్యపాన నిషేధానికి తగిన వాతావరణం సృష్టించాలి. శతజయంతి సంవత్సరం ముగిసేలోగా ఏదో కార్యక్రమమైన సమర్థవంతంగా పూర్తి చేయడం కుదిరేది. కార్యక్రమాలను దృఢనిశ్చయముతో అమలుచేస్తూ మద్య నిషేధం అవశ్యకతగురించి బీదప్రజలలో ప్రచారంచేస్తూ ఈ సంవత్సరంలో సంపూర్ణ మద్యనిషేధాన్ని సాధించగలిగితే గాంధీజీ తోడివలన ఆచరిస్తున్నామని ప్రకటించడానికి అర్హతను సంపాదించుకోగలము.

పి. గోపాల్ కిషన్‌రావు

హైదరాబాద్

* * *

తలకొండపల్లికి మండుల సరఫరా

ఆర్యా,

మా తలకొండపల్లిగ్రామం ఆమనగల్లు జిల్లాలోని పెద్దగ్రామం. ఈ గ్రామం జనాభా దాదాపు మూడు వేలు. ఈ గ్రామంలో ప్రభుత్వ ఆయుర్వేద ఆస్పత్రి దాదాపు 15సంవత్సరాల నుండి ఉన్నది. ఈ గ్రామము చుట్టుపట్ల చాల చిన్న చిన్న గ్రామాలు గలవు. ఈ చుట్టు పక్కల గ్రామ ప్రజలు ప్రతివిషయములో ఈగ్రామముపైనే ఆధారపడియున్నారు. ఆస్పత్రికి వచ్చువారి సంఖ్యగూడ రోజురోజుకు పెరుగుచున్నది. చాలవరకు బీదకుటుంబీకులే ఈ ఆస్పత్రికి వస్తారు. కాని ప్రభుత్వం సప్లైచేయు మందులు సరిపోక మందుల కొరకు వలన ఆస్పత్రికి వచ్చు రోగులు నిరుత్సాహపడి తిరిగిపోవలసివచ్చుచున్నది. ఈ ప్రాంతంఅన్నిరంగాలలో చాల వెనుకబడి యున్నది. కావున ప్రభుత్వంవారు ఈ ఆస్పత్రికి మందుల కొరకు బడ్జెట్టు ఎక్కువవేసి, ఆస్పత్రికి వచ్చు రోగులకు పరిపోకుండుటకు తోడ్పడగలరని మనవి.

తలకొండపల్లి.

డి. భూపాల్ రెడ్డి.

పోలీస్ అనుకూల వ్యతిరేక వర్గాలమధ్య సంఘర్షణలు

న్యూయార్క్‌లో, అక్టోబర్ 25 (రాయిటర్)

3వ పార్టీ అభ్యర్థిగా అమెరికా అధ్యక్షపదవికోసం పోటీచేస్తున్న జార్జి వాలేస్ అక్కడికి వచ్చినప్పటి నుండి ఆయన అభిమానులకు వ్యతిరేకులకు మధ్య తీవ్ర ఘర్షణలు జరిగాయి. వాలేస్ వ్యతిరేక ప్రదర్శకులను పోలీసులు లాఠీలతో చెదరగొట్టారు

హోటలులో సమావేశంలో పాల్గొంటున్న శ్వేతజాతీయురిలిమానులు "వాలేస్ పవర్, వైట్ పవర్" అని కేకలు వేయగా, వెలువలినిలబడివున్న మూడు వేల మంది ప్రదర్శకులు "వాలేస్ తిరిగిపో" అని నినాదాలు రాశారు.

ఈ సంఘర్షణలో రాళ్ళు సీసాలు విరుచుకొన్నారు. పలువురు గాయపడ్డారు.

ఆకాశవాణి

ఆదివారం 27-10-1968

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోహెర్జ్)

62.50 మీ (4800 కిలోహెర్జ్)

ఉ॥ 6-30 నుండి 7-45 వరకు

42.02 మీ (7140 కిలోహెర్జ్)

ఉ॥ 8-00 నుండి 9-30 వరకు

30.86 మీ (9720 కిలోహెర్జ్)

మ॥ 12-30 నుండి సా॥ 4-00 వరకు

62.50 మీ (4800 కిలోహెర్జ్)

సా॥ 5-55 నుండి రా॥ 10-40 వరకు

ఉ॥ 6-30 వందేమాతరం, 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 భక్తిరంజని సంప్రదాయ కీర్తనలు 7-00 తెలుగులో వార్తలు 7-15 సంగీత శిక్షణ 7-30 అమరవాణి సంస్కృత కార్యక్రమము 7-45 స్తుతిమాల 7-55 మాస్టిముఖాన 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 ఆ. భాగవతాలు 9-00 వాతావరణ మూడ. ప్రసార సమాప్తి.

12-30 కార్మికుల కార్యక్రమము 1-00 రంగవల్లి 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 చిత్రసీమ 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ మూడ, చిత్రసీమ 2-15 కాలవిశేషం 3-00 నివేదిత పాటలు 4-00 ప్రసార సమాప్తి.

సా॥ 5-55 భక్తిరంజనలు 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 ఉర్దూలో కార్యక్రమము హైదరాబాదు. కడపటి మార్కెట్ 6-25 ముఖ్య ప్రకటనలు 6-30 వ్యవసాయ విషయాలు 7-00 తెలుగులో వార్తలు 7-15 తెలుగుపాట 7-30 చిత్రసీమ 7-45 తరుణభారతి 8-15 మాటలిలలో 8-25 ఈ మావివు పాట 8-30 మీరుకోరిన పాటలు 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 డిల్లీ నుండి రిలే 9-30 విజయవాడవరకు 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 హిందీలో వార్తలు 10-40 జనగణమన, ప్రసార సమాప్తి.

కడప

388.8 మీ (770 కిలోహెర్జ్)

సా॥ 5-55 నుండి రా॥ 10-40 వరకు

శనివారములు మాత్రము

సా॥ 5-55 నుండి రా॥ 11-10 వరకు

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోహెర్జ్)

సా॥ 5-55 నుండి రా॥ 10-40 వరకు

హైదరాబాద్-బి

288 మీ (1060 కిలోహెర్జ్)

మ॥ 2-00 చిత్రపటి పై 2-10 ఉర్దూలో వార్తలు 2-30 మధుర సంగీత 2-30 బర్మాంకలియే 3-00 ప్రసార ప్రసారాలు

సా॥ 5-00 సర్వం 5-30 ఆశాలాలా భక్తి కర్ణిక్ భజనాలు 6-00 చిత్రపటి పై 6-15 తర్వాత వార

ప్రభుత్వోద్యోగుల సమ్మెహక్కు రద్దుచేస్తే ఉప్ప ప్రతిఘటన

రక్షణశాఖ సిబ్బంది సహకార సంఘాల నాయకుడు శ్రీ ఎస్. యం. బెనర్జీ హెచ్చరిక

న్యూఢిల్లీ అక్టోబర్ 25 యు ఎన్ ఐ

ప్రభుత్వ సిబ్బంది సమ్మె చేయరాదని నిషేధించడానికి ప్రభుత్వం జరిపే ప్రయత్నాలనికి తాము ప్రతిఘటన ఎదురవుతుందని రక్షణశాఖ సిబ్బంది అఖిల భారత సమాఖ్య అధ్యక్షుడు శ్రీ ఎస్. యం. బెనర్జీ నేడు ఇక్కడ హెచ్చరించారు.

ప్రభుత్వ సిబ్బంది సమ్మెను నిషేధించాలని కార్మికశాఖ కార్యదర్శి శ్రీ ఎ. పి. మధూ ఇటీవల సూచించారు దానిపై నేడు ఇక్కడ వ్యాఖ్యానిస్తూ శ్రీ బెనర్జీ పై విధంగా హెచ్చరించారు కమ్మె చేయడమనేది ఉద్యోగుల ప్రాథమిక హక్కు. ఎటువంటి పరిస్థితులలోనూ అహక్కును వదలుకోవలసిందని అయన అన్నారు.

సమ్మెలు లేకుండా చూడాలని ప్రభుత్వం కోరుకుంటే యుక్త సంప్రదింపుల సమస్యను పునరుద్ధరించి సత్వర పరిష్కారం చేయడం అని అయన సూచించారు. జీవితావసరాలకు సరిపోయే జీతాలివ్వడం ఇరు సమస్యకు మధ్య పరిష్కారానికి సమర్థవంతమైన పరిష్కారం కనుక ప్రభుత్వం ఈ విధంగా చేయకపోతే ఫలితం మేలైనదిగా 19వ తేదీ సమ్మె అని అయన అన్నారు

మధూ అభిప్రాయాలే ప్రభుత్వాభిప్రాయాలయితే పక్షంలో దేశవ్యాప్త ఉద్యమానికి సిద్ధులై ఉండవలసివస్తుందని కేంద్రప్రభుత్వోద్యోగులకు అయన విజ్ఞప్తి చేసారు

కార్మికశాఖ కార్యదర్శి ప్రకటించిన అభిప్రాయాలు ప్రభుత్వానికి కూడా ఉన్నాయా అనే విషయాన్ని వెల్లడించవలసివస్తుందని కార్మిక మంత్రిని శ్రీ బెనర్జీ కోరారు.

రాజకీయ సమస్యల పరిష్కారంలో శాస్త్రవేత్తల బాధ్యత

మహారాష్ట్ర గవర్నర్ చరియన్ వివరణ

బొంబాయి అక్టోబర్ 25 (పిటిఐ)

గాంధేయ అహింసా సిద్ధాంతాల ద్వారా జాతీయ సమస్యల పరిష్కారానికై జాతీయ శాస్త్రవేత్తలు ఎక్కువ శ్రద్ధ వహించాలని మహారాష్ట్ర గవర్నర్ డాక్టర్ చరియన్ నేడు విజ్ఞప్తి చేసారు.

భారత జాతీయ శాస్త్రవేత్తల పథమ వార్షికోత్సవాల ప్రారంభోత్సవ గవర్నర్ అధ్యక్షత వహించారు మూడు రోజులపాటు జరిగే యీ వార్షికోత్సవాలకు దేశ లోని అన్ని విశ్వవిద్యాలయాలకు చెందిన 810 మంది హాజరైనారు.

జాతీయ జీవితంలో ఎన్నికల అనంతరం పెక్కు రాష్ట్రాలలో కాంగ్రెసేతర పక్షాలు అధికారంలోకి రావడంతో దేశంలో ప్రజాస్వామిక వ్యవస్థ దూరం కాగా మారినదని ఎన్నికల పభావం దీనిపై ఎంతగానో ఉన్నదని రాష్ట్రపతి కేంద్రప్రభుత్వాల మధ్య సమన్వయం లోపాలకు రాజ్యాంగపరంగా పని చేయడానికి తగువిధంగా మార్పులు అవసరమని చరియన్ అన్నారు

ఇటీవలి అనుభవాల దృష్ట్యా మన విదేశాంగ విధానాన్ని కూలంకషంగా సమీక్షించుకోవలసిన అవసరాన్ని గుర్తించిన దని చాలా శాతం ఎత్తుగడల మంచి చక్కని లాభ నష్టాలు కోవలసిన అవసరం ఉన్నదని డాక్టర్ చరియన్ అన్నారు. శాస్త్రీయత పరిశీలనకు అహింసాపరిపాలనలో విశ్వాసం ఉన్నదని మహాత్మా గాంధీ దేశ సమైక్యతకు భద్రతకు అవసరమైన విధంగా వ్యవహరించగలదని తెలిసి అయిన అన్నారు

సవంబర్ 2వ తేదీన బొంబాయిలో ప్లాస్టిక్ ఉత్పత్తిదార్ల సభ

లక్ష్మణస్వామి మొదలియార్ అధ్యక్షత వహిస్తారని ప్రకటన

బొంబాయి అక్టోబర్ 25 యుఎన్ఐ

ప్లాస్టిక్ ఉత్పత్తిదార్ల సమావేశ పత్రేకల 2వ తేదీన బొంబాయిలో జరుగుతుంది మద్రాస్ విద్యామంత్రి శ్రీ ఎ. లక్ష్మణస్వామి మొదలియార్ ఈ మహాసభకు అధ్యక్షత వహిస్తారు కేంద్ర పెట్రోలియమ్‌శాఖ మంత్రి శ్రీ కె. రఘురామయ్య ప్రారంభోత్సవం చేసారు

దేశ ప్లాస్టిక్ పరిశ్రమ అభివృద్ధికి గల మార్గాలను గురించి ఈ మహాసభలో చర్చిస్తారు. దేశం నలుమూలల నుండి వచ్చిన కొన్ని వందల మంది ప్లాస్టిక్ ఉత్పత్తిదారులు ఈ సభలో పాల్గొంటారు

పనిముట్ల తిరిపివల్ల మద్రాస్ విద్యామంత్రి విదేశ పర్యటన వాయిదా

మద్రాస్, అక్టోబర్ 25 యుఎన్ఐ

పని ముట్ల తిరిపివల్ల మద్రాస్ విద్యామంత్రి వి.ఆర్. నెడుంచెజియన్ తమ విదేశ పర్యటనను రద్దు చేసుకున్నారు

పారిస్‌లో జరగనున్న యునెస్కో మూడేళ్లకు పాలకమండలి సమావేశాలకు హాజరయే నిమిత్తం ఈ నెల 28వ తేదీన ఆయన బయలుదేరవలసి ఉన్నది కాని ఇప్పుడు ఆ పర్యటనను రద్దు చేసుకున్నారు.



తిరుమల గిరిలోని కేంద్రీయ విద్యాలయ విద్యార్థిని ప్రదర్శిస్తున్న ఉస్మానియా యూనివర్సిటీ సైన్స్ విభాగం 'డీన్' డాక్టర్ ఎస్. వి. సుబ్బారావు ఇటీవల ప్రారంభోత్సవం చేసినప్పటి దృశ్యం

మజగామ్ డాక్‌లో ప్రయాణికుల నౌకల నిర్మాణం

అమెరికాకు పనామా పనాజీ అధ్యక్షుని వేంకోలు

బొంబాయి, అక్టోబర్ 25 (పిటిఐ)

ఇటీవల "నిలగిరి" అనే గుర్తు పేరుగల నౌకను నిర్మించిన బొంబాయిలోని ప్రభుత్వ యాజమాన్య సంస్థఅయిన మజగామ్ డాక్ అధునికమైన ప్రయాణికుల నౌకలకుకూడా నిర్మాణం గల స్థితిలో ఉన్నదని డాక్ చైర్మన్ రక్షణ ఉత్పత్తుల శాఖ కార్యదర్శి అయిన శ్రీ హెచ్ ఎస్ వరిన్ తెలియజేశారు.

భారత నౌకాయాన సంస్థ రెండు ఎయిర్ కండిషన్ ప్రయాణికుల నౌకలకోసం ఆర్డరు పంపినదని, వాటిని నిర్మించ బోతున్నామని శ్రీ వరిన్ అన్నారు

నౌకాయాన సంబంధ భవిష్యదవసరాలకు అనుగుణంగా చేయదగినదానికోసం ఈ డాక్‌యార్డు దేశ రక్షణ నిపుణుల బృందం ఒకటి డైరెక్టర్ విభాగ మేనేజరైన డాక్టర్ టి. ఎస్ రఘురామ్ నాయకత్వంలో తూర్పు అఫ్రికా, మలేసియా నౌకామార్గాలను పరిశీలించి వచ్చారు.

రెండు ప్రయాణీకుల నౌకలను డిజైను చూపాలని చారని, వాటిలో అమర్చే సమస్యలన్నీ దేశవాళీ పద్ధతిలో ఉంటాయని అన్నారు.

విదేశీ కొనుగోళ్ల విజ్ఞాపనాన్ని అమలు రించకుండా నౌకలకు డిజైను స్వదేశీయమన్న యాపారం దిశగా ఇదే ప్రథమ అని శ్రీ వరిన్ అన్నారు

దీపావళి సందర్భంగా యాదవుల వేడుకలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబర్ 25

జంటనగరాలలో యాదవులు నిన్న నేడు మెమోరియల్ మ్యాచులువద్ద ఉన్న తమ సర్దార్ దేవాలయం దు కొన్నారు సహపంక్తి వార్షిక పోటీలో పాల్గొన్నారు. సుమారు 250 దున్నపోతులు ఈ పోటీలో పాల్గొన్నాయి

దున్నపోతులను ఎంతో అందంగా అలంకరించి మేళతాళాలతో ఊరేగింపుగా పోటీకి తీసుకు వచ్చారు. రోడ్డు పక్కన సమృద్ధి ఎక్కువ కావడంతో చాలా పేరు అర్. టి.సి.సి టి బస్సులను రద్దు చేయవలసి వచ్చింది

అమెరికన్ కాన్సులేట్ జనరల్‌గా లీయ్ పేక్‌పీస్ నియామకం

ముంబాయి, అక్టోబర్ 25

ముంబాయిలో అమెరికన్ కాన్సులేట్ జనరల్ లో డాక్టర్ రాబర్ట్ డబ్ల్యు కాల్సెల్ స్థానే లీయ్ పేక్‌పీస్ వచ్చారు. శ్రీ లీయ్ ఇదివరకు రెండుపార్టుల ఢిల్లీ లో అమెరికా రాయబార కార్యాలయం లో పనిచేశారు. అప్పటికి హైదరాబాద్ ముంబాయి బెంగుళూరు కొచ్చిన్, తిరువనంతపురం వచ్చి వెళ్లారు

శ్రీ లీయ్ 1950లో వచ్చి ఇండియాలో రెండేళ్లు పనిచేసి వెళ్లారు తన అప్పట్లోనే దక్షిణాది రాష్ట్రాలు చూచారు

బెల్జియన్ అమెరికా రాయబార కార్యాలయంలో పనిచేసిన తరువాత కిన్షాసా నియా యూనివర్సిటీ ఆగ్నేయాసియా విజ్ఞానశాలలో ఒక సంవత్సరం చదివి. 1957 లో మళ్లా ఇండియా వచ్చి 1961 దాకా ఉండి వెళ్లారు.

ఆతరువాత బాలుగేళ్లు వాషింగ్టన్‌లో విదేశాంగశాఖలో పనిచేశారు అంతకుముందు కొన్నాళ్లు పాకిస్తాన్‌లో మెరికన్ కాన్సులేట్ లో పబ్లిసిటీ అఫీసర్ గా ఉన్నారు అకాశారా టర్కీలో 1966నుంచి 1968 వరకు పనిచేశారు

లీయ్ 1948లో విదేశాంగశాఖలో చేరారు మొదట్లో దక్షిణఅమెరికాలో స్పేన్‌లో ఉన్నారు ఈయన చరిత్ర పండితుడు యేలీ విశ్వవిద్యాలయం పట్టభద్రులు, హార్వర్డ్ విశ్వవిద్యాలయం ఎం. ఏ డిగ్రీ తీసుకొన్నారు. కాలిఫోర్నియా యూనివర్సిటి నుంచి మరొక ఎం. ఏ. డిగ్రీ తీసుకొన్నారు కనెక్టికట్ రాష్ట్రానివాసి.

శ్రీమతి లీ డ్రెస్ పేక్‌పీస్ బైరన్ మార్ కాలేజి (పెన్సిల్వేనియా) పట్టభద్రురాలు ఈమెకు కళలు అంటే చిత్రకళ తెలుసు. వీరికి ముగ్గురు సంతానం పెద్ద అమ్మాయి యాపి 11 రెండవ అమ్మాయి టిమోతి (7 మూడవ సంతానం అబ్బాయి పీటర్ (4) వీరు ముగ్గురూ తల్లి దండ్రులతో వెళ్లారు.

మళ్ళా ఇండియా రావటం తనకు చాలా సంతోషం ఉందన్నారు శ్రీ పేక్‌పీస్ ముఖ్యంగా దక్షిణాదిన ఉండటమంటే చాలా సంతోషమన్నారు.

74 నాటికి ప్రతి ఉత్పత్తి 81 లక్షల టన్నులకు పెంచాలని సిఫారసు

న్యూఢిల్లీ, అక్టోబర్ 25 (పి. టి. ఐ)

దేశ లో ప్రతి ఉత్పత్తిని 61 లక్షల టన్నులుండి కాలిగిన పరిశ్రమలు కాని 81 లక్షల టన్నుల టన్నులకు పెంచాలని సిఫారసు చేసారు.

ఆహార వ్యవసాయశాఖ శాఖలకు అధ్యయనబృందం 1974 నాటికి దేశములో ప్రతి అవసరం 86 లక్షల టన్నులకు తగ్గగలదని అ బృందం పరిశీలించి సుమారు 7 లక్షల 80 వేల టన్నుల ప్రతి దిగుమతి చేసుకుంటుండగా 19/8 నాటికి అది 4 1/2 లక్షల టన్నులకు తగ్గగలదని అ బృందం దేశ లో ఉత్పత్తి 81 లక్షల టన్నులకు పెంచాలనికి సిఫారసు చేసారు

దేశ లోని 60 కోట్ల మంది తలసరిన 15 1/2 మీటర్ల బట్ట కావాలని 70 కోట్ల మీటర్ల బట్ట 850 వేల టన్నుల ప్రతి ఎగుమతి చేయగలమని అంచనా కాని దేశంలో అవసరం 85 లక్షల టన్నులుగా నిర్ణయించారు.

80 లక్షల హెక్టార్ల ప్రదేశ లో ప్రతి రెండుసార్లు. ప్రతి దిగుబడి పెంచడానికి తగువర్యలు గైకొనాలని కూడా సూచించారు.

స్వంతవాడకానికై పరిమితంగా ట్రాక్టర్ల దిగుమతికి అనుమతి

వాణిజ్య మంత్రిత్వశాఖ ప్రకటన

న్యూఢిల్లీ అక్టోబర్ 25 (యు. ఎన్. ఐ.)

వ్యవసాయదారుల స్వంత వాడకానికై పరిమితంగా ట్రాక్టర్ల దిగుమతి చేసుకోవడానికి అనుమతించాలని ప్రభుత్వం నిర్ణయించినదని

ఏయేరకం ట్రాక్టర్ల దిగుమతికి అనుమతిస్తారో వివరిస్తూ వాణిజ్యమంత్రిత్వశాఖ నేడు గెజిట్ ప్రకటన చేసినది.

వర్ధమాన దేశాలలో సహకార ఉద్యమ ప్రాధాన్యం

ఆర్విల్ ఫ్రీమన్ అభిభాషణ

వాషింగ్టన్, అక్టోబర్ 25

సహకారసంస్థలు అమెరికాకు ఉపయోగపడినట్లే వర్ధమాన దేశాలన్నింటికీ ఉపయోగపడగలవని అమెరికా వ్యవసాయమంత్రి అర్విల్ ఫ్రీమన్ ప్రకటించారు.

అమెరికాకూడా ఒకప్పుడు వర్ధమాన దేశమేనని అన్నారాయన.

ఈ నెలలో అమెరికా జాతీయసహకార మాసం జరుపుకున్నది. అమెరికాలో వ్యవసాయ, ఆర్థిక, సాంఘిక అభివృద్ధికి సహకార ఉద్యమంవల్ల జరిగిన మేలును పురస్కరించుకుని ఈ మాసోత్సవాలు జరుపుకున్నారు.

పదేళ్లాంగశాఖ కార్యాలయంలో శ్రీ ఫ్రీమన్ ఈ పనిగాన్ని అయనతర పుడ వ్యవసాయశాఖ సహాయ మంత్రి జాన్ బేకర్ చదివారు

సహకారసంఘాలు ప్రపంచ వేరు సంస్థలు చిత్తశుద్ధులే. వీటికి ధనవనరులు తక్కువగా వీటివ్యవహారాలన్నీ నిర్వహించుకోగలరు అమెరికాలో 45 000 సహకార సంఘాలున్నాయి. వీటిలో 220లక్షలమంది సభ్యులున్నారు

250లక్షల మంది పైచిలుకు గ్రామీణ ప్రజలకు అంటే దేశజనాభాలో. అయిదింట రెండువంతులమందికి విద్యుచ్ఛక్తి కొరకు సహకార పరిశ్రమలు గ్రామీణ సహకార విద్యుచ్ఛక్తి కొరకు సహకార సంఘ అధ్యక్షులు లిఖిస్తున్నారు.

"అమెరికా వ్యాపారరంగంలో సహకార సంస్థలు ఒకముఖ్యభాగం. ఆర్థికరంగానికి పురోగతిని, అందరికీ భాగ్యానికి ఇవి తోడ్పడతాయి అని వ్యక్తిని గుర్తించి. వ్యక్తికి ప్రాతినిధ్యం సహకారం." అని శ్రీ ఫ్రీమన్ ప్రసంగంలో అన్నారు.

"సహకార సంఘాలవల్ల అమెరికాకు లభించిన ప్రయోజనాలలో చాలభాగం వీటివల్ల వర్ధమాన దేశాలకు కూడా లభిస్తాయని మాంచి గోరుతున్నాను" అని అన్నారు.

ఆసియా, ఆఫ్రికా లాటిన్ అమెరికా ఖండాలలోని 50 దేశాలలో వ్యవసాయోత్పత్తి, పంటల అమ్మకం, శిక్షణ విద్యాలోధన, గృహనిర్మాణ, వరదనీటి, భ్యాంకింగు వంటి రంగాలలో సహకార కార్యక్రమాల నిర్వహణలో అమెరికా తోడ్పడుతున్నదని శ్రీ ఫ్రీమన్ చెప్పారు.

అమెరికా అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ (యు.ఎస్.ఏ.ఐ.) వ్యవసాయశాఖ కలిసి వర్ధమాన దేశాలు అభివృద్ధి కృషిని సహకార సంస్థల ద్వారా నిర్వహించుకొనటంలో తోడ్పడే కార్యక్రమాలను పథకాలను రూపొందించదగునని అయన సూచించారు.

విదేశాలలో సహకార సంస్థలద్వారా సాధించిన విజయాలను ఉన్న అవకాశాలనూ గురించి చెబుతూ అయన ఇట్లా తెలిపారు.

— భారత దేశంలో 1190 లక్షల డాలర్ల వ్యయంతో నత్రజని ఎరువుల ఫ్యాక్టరీని సహకార రంగ లో నిర్మిస్తున్నారు ఇది ఉత్పత్తి ప్రారంభించిన తరువాత దేశంలో ఎరువుల ధరలు 30 శాతం తగ్గవచ్చునని అంచనా. పరిశీలించగా అధిక ఆహారోత్పత్తి జరిగి దేశ స్వయం సమృద్ధం కావటానికి తోడ్పడుతుంది.

ఆసియాలో ఆర్థిక పురోభివృద్ధి పట్ల జపాన్ ప్రత్యేక బాధ్యత

అంతర్జాతీయ సదస్సులో సూచన

టోక్యో, అక్టోబర్ 25 (యు పి.ఐ)

ఆసియా దేశాలమధ్య ఆర్థిక సహకారం, పురోభివృద్ధిసాధనకు దేశం పై జరిగిన యీ అంతర్జాతీయ చర్చాగోష్ఠిలో ఇదియా, జపాన్ సింగపూర్, బర్మా తైవాన్, హాంగ్‌కాంగ్ ఇండోనేషియా దక్షిణకొరియా, మలేషియా సింగపూర్ పాల్గొన్నాయి అత్యధిక వేగంతో పెరిగిపోతున్న ప్రపంచ జనాభాను అరికట్టడానికి కూడా గట్టి చర్యలు గైకొనాలని చర్చాగోష్ఠి సూచించినది.

ఆసియా దేశాల ఆర్థిక పటిష్టతకు గ్రామ మట్టి వర్తకులపై అధికంగా విదేశ సహాయం తో పారిశ్రామిక వ్యవసాయ రంగాలలో శీఘ్రగతిన పురోభివృద్ధి పొంది చాలా ఆసియా దేశాల మధ్య సమన్వయం ఉండాలని కూడా అభిప్రాయం పడిరినట్లు కేంద్ర జారీచేసిన సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు

ఆర్థికాభివృద్ధి విదేశ సహాయం పారిశ్రామిక సహకారం మొదలైన అంశాలకు సంబంధించిన మూల సమస్యలపై కూడా చర్చ జరిగినది

రష్యాలో కేంద్రమంత్రి బి.ఎస్.మూర్తి పర్యటన

హైదరాబాద్ అక్టోబర్ 25

కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య కుటుంబ నియంత్రణ పట్టణాభివృద్ధి వ్యవసాయశాఖల ఉపమంత్రి శ్రీ బి.ఎస్. మూర్తి ఈ నెల 28వ తేదీన రైలులో హైదరాబాదు నుంచి ఉదయం 8 గంటల 10 నిమిషాలకు వలసా వస్తారు అయన అరోజు రాత్రి శ్రీ శాకుళంలో ఉండి 30వ తేదీ సాయంత్రం 4 గంటలకు కారులో విశాఖపట్టణం వెళతారు.. ఆరోజు విశాఖపట్నం లో ఉండి అయన నవంబర్ 1వ తేదీ సాధ్యాన్ని 12 గంటల 5 నిమిషాలకు రైలులో సామర్లకోట వెళతారు. ఆరోజు రాత్రి కాకినాడలో ఉండి అయన మరుసటి రోజు ఉదయం 8 గంటలకు కారులో రాజమండ్రి వెళతారు శాఖ్యరేవు పర్యాటక మందిరంలో అనంతర అయన నవంబరు 3వ తేదీ నాడే పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరులో ఉండి నవంబరు 8వ తేదీ సాయంత్రం 5 గంటలకు విజయవాడ చేరుకొంటారు. అక్కడ రెండు రోజులు ఉండి అయన అక్కడ నుంచి రైలులో బయలుదేరి 8వ తేదీఉదయం 5 గంటల 40 నిముషములకు సికింద్రాబాద్ వస్తారు. కేంద్ర మంత్రి నవంబర్ 8వ తేదీన సాయంత్రం 4 గంటల 20 నిముషాలకు బయలు దేరి ఢిల్లీ వెళతారు. అయన నగరంలో జిల్లా ప్రభుత్వ అతిథి గృహంలో బస చేస్తారు.

విలాసవంత్రుల వినోదానికి
నగరంలోని ధరలకు పొందవచ్చును.
కోల్డ్ బీర్
కోరే పానీయాలు
హృదయకరమైన మొగలై భోజనం
హోటల్ పిక్‌నిక్
ఉస్మాన్ సాగరు - గండిపేట్

బి-టెక్స్
తామర, దురద, కురుపులకు
బి-టెక్స్

చెకోస్లావాకియాపై దాడికి కాదార్ సమర్థన

బుడాపెస్ట్, అక్టోబర్ 25 (ఎఫ్ఎ)

చెకోస్లావాకియాపై దాడి తప్పని పరిగా చేసినదే కాని పరదాకు చేసినది కాదని హంగేరి కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి జానోస్ కాదార్ అన్నారు

చెకోస్లావాకియా వ్యవహారాలలో మేము జోక్యం దేనికి దానికన్నా ఎక్కువగానే తోడ్పడ్డామని కాదార్ పార్లమెంటు సభ్యులతో మాటాడుతూ అన్నారు.

చెకోస్లావాకియాలో పరిస్థితి ఇంతగా పరిణమించడం తో మిగిలిన బాధ్యతను కూడా మేము కలసి హంగేరి సైన్యాలు కూడా చెకోస్లావాకియాలో ప్రవేశించవలసి వచ్చినదని కాదార్ అన్నారు.

చెకోస్లావాకియా ప్రాగ్రేడు అనగానికి ముందు జరిగిన పోరాటం దిద్దుకోవాలని పనే కాదు సహకారం అర్థం చేసుకోగలుగుతుని అయితే సంఘ విద్రోహక శక్తులను నిర్మూలించడానికి పోవడ జరుగుతుందనికూడా అయన అన్నారు ఆగస్టు 21వ తేదీన చెకోస్లావాకియాపై దాడి జరిగిన అనంతరం కాదార్ బహిరంగంగా ప్రసంగించడం ఇదే ప్రథమం.

విజయవాడ చెరలపొడి ఫ్యాక్టరీ జనవరికి ఉత్పత్తి ప్రారంభం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ అక్టోబర్ 25

బ్యాక్టీరియమికి రెండవ యుని పెక్ విభాగం లో విజయవాడలో కార్మికవ్యయంలో నిర్మించిన పాలపొడి ఫ్యాక్టరీ జనవరి మాసం కాని ఉత్పత్తి ప్రారంభిస్తుంది.

విదేశాలనుండి దిగుమతి కావలసిన కొన్ని విడిభాగాలు విడిచేత. మిగిలిన మిగిలిన ఫ్యాక్టరీ అంతా నిర్మాణం పూర్తయి సిద్ధంగా ఉన్నదని వ్యవసాయ మంత్రి శ్రీ తిమ్మారెడ్డి పేర్కొన్నారు ఈ ఫ్యాక్టరీకి ప్రారంభోత్సవం చేయదలచినదిగా ప్రధానినికోరుకున్నట్టు అయన చెప్పారు

అంటనగరాలలో పేరొందిన పాలన్నీ నిత్యయిలచేత స్థితి వచ్చినదని కాదు అమ్మకానికి పాలన్నీ పాలసరఫరా అధికారులు కొనుగోలు చేయడలేదని కొందరు రైతులు తన ఫిర్యాదు చేసారని శ్రీ తిమ్మారెడ్డి అన్నారు.

కొత్త కార్యక్రమం జారీ చేయడంలో యీ సమస్య పరిష్కార కాగలదని అయన అన్నారు.

కుటుంబనియంత్రణ ప్రచార సాధనాల తయారీలో పోటీ

ఎంటీలు పంపేందుకు గడు పొడిగింపు

హైదరాబాద్ అక్టోబర్ 25

తెలుగులోనూ ఇతర భాషలలోనూ ఉర్దు లోనూ కుటుంబ నియంత్రణ గురించిన వ్యాఖ్యానాలతో పాటి కలవాటి ప్రకటన సంస్థల నమూనాలతోటికి ఎంటీలు పంపే దుకూ. కుటుంబనియంత్రణ గురించిన వ్యాఖ్యానాలు పంపే దుకూ గడువు 1968నవంబరు 10వరకు వైద్య ఆరోగ్య పనుల డైరెక్టరు కార్యాలయం కాలాకు కుటుంబ నియంత్రణ విభాగంవారు పొడిగించారు.

గాంధీ సూక్తులతో లక్షలకొలది ప్రతుల ప్రచురణకు ఏర్పాటు

న్యూఢిల్లీ, అక్టోబర్ 25

గాంధీజీ జన్మశతాబ్ద్యుత్సవాల సందర్భంగా విద్యాసంస్థలు సాంఘిక కేంద్రాలు, గ్రంథాలయాలు మొదలైన వాటికి పవ్ రియుటానికిగాను రేడియో, పరిశ్రమల మంత్రిత్వశాఖ శాఖలు ప్రకటనలు దృశ్య ప్రచార విభాగం డైరెక్టరీ కార్యాలయం వారు గాంధీ చిత్రం కాపీలు లక్ష 25 వేలు ప్రచురించారు కాపీలు భవనంలో పెట్టాడ దీయబడిన వర్ణ చిత్రం ఆధారంగా తీసుకొని వీరు ఈ చిత్రాన్ని ముద్రించారు రాష్ట్రపతి భవనంలోని వర్ణ చిత్రాన్ని ప్రముఖ మైసూరు చిత్రకారుడు చిత్రించారు. ఈ చిత్ర ప్రేమ్ ఇట్టి చుట్టుని ఇట్లో తగిలి దుకోటానికి వీలుగా పుటుంది. ప్రాంతీయ భాషలలో ఈ చిత్రం కాపీలకు రాష్ట్ర ప్రభుత్వాలు తయారుచేస్తున్నాయి

గాంధీ చిత్రతో కూడిన కాగ్జీల రెండు లక్షల ఈ కార్యాలయం వారు ముద్రించారు కలకత్తాలోని ప్రభుత్వ ముద్రణాలయాలలో ఇవి ముద్రించబడినాయి న్యూఢిల్లీలోని గాంధీ శతాబ్ద్యుత్సవాలకు సంబంధించిన ప్రణాళికలో ఇవి కాలు యేర్పాటు చేసుకునే వరకు ద్వారా ఒక్కొక్కటి 20 పైసలకు విడిచి ప్రజలకు పంపిణీ చేయటానికి యేర్పాట్లు జరుగుతున్నాయి

ప్రకటనలు దృశ్యప్రచార విభాగం వారు ప్రచురించే 1969 సంవత్సరపు డైరీలో 12 గాంధీ చిత్రాలు మాయి ప్రతిపేజీలో గాంధీ సూక్తులు ముద్రించబడుతాయి ఇలా తగినట్టుగా ఈవిభాగం వారు పిల్లలకు డైరీ" ఒకదాన్నిగాంధీ జీవితం ధించినవి రిస్తున్నారు. ప్రఖ్యాత చిత్రకారుల వర్ణచిత్రాలు మొదలైన వాటి టూత్‌పేస్టు రెప్పిసే దీనిలో పొందపరుచబడుతాయి.

ప్రకటనలు, దృశ్యప్రచార విభాగం వారు ప్రచురించే 1969 సంవత్సరపు క్యాలండర్ కూడా గాంధీజీ చరిత్రకు సంబంధించే వుంటుంది ప్రఖ్యాత ప్రకారుల వర్ణచిత్రాలు శిల్పాల ఫోటోలు దీనిపై ముద్రించబడుతాయి.

గాంధీ శతాబ్ద్యుత్సవాల సందర్భంగా దేశ ప్రజలలో ప్రతిఒక్కరికీ దేశంలో ప్రతి గ్రామానికీ గాంధీజీ సందేశాన్ని అందచేసే క్రమంలో భాగంగా ఈవిభాగం వారు పుస్తకాలపై చేసే ముద్రణలు ప్రకటన పత్రాలను, గాంధీచిత్రాలు ప్రచారంలో కూడిన చిన్న పుస్తకాలను చదువుమన్నారు పనిలకు కార్మికులకు విద్యార్థులకు, పారిశ్రమికులకు ప్రత్యేకంగా ఉత్సాహకరంగా వుండే గాంధీసూక్తుల ముద్రించబడే ప్రత్యేక ప్రకటనపత్రాలు కూడా వీటిలో వున్నాయి.

రష్యాతో పోలిచూస్తే మనదేశంలో తక్కువ లోతుకే నీరు లభ్యం

సైపూర్ అక్టోబర్ 25 (యుఎన్ఐ)

రష్యాలో ఎక్కడోకాస నీరు పడుతుందో పోలిచూస్తే మనదేశ లో గొప్ప పుకాలుకు నీరులభించే లోతు చాలా తక్కువని కేంద్ర ఆహారమంత్రి శ్రీ జగజీవన్ రామ్ అన్నారు.

400 అడుగుల నుండి 450 అడుగుల లోతువరకూ ప్రదేశాలలో ఇక్కడ నీరు పడదని లోగడ కొందరు వచ్చినప్పుడు మాకు చెప్పారని, అయితే చాలా తక్కువనని అయన అన్నారని శ్రీ జగజీవన్ రామ్ తెలిపారు.

రష్యాలో 1200 అడుగుల నుండి 1400 అడుగులలోకు వరకూ పడదని అప్పుడు కొనసాగి చెప్పారు. దానితో పోలిచూసినప్పుడు మన దేశంలో చాలా తక్కువలోతుకే నీరు పడుతుందని శ్రీ జగజీవన్ రామ్ అన్నారు.

రాజస్థాన్ ఎడారి ప్రాంతంలో మంచి నీటివసతుల్ల పరిష్కారానికి 200కోట్ల పెట్టుబడులవల్ల ప్రత్యేకించి అయన అన్నారు.

సింగపూర్‌లో వాణిజ్యం తగ్గించుకోవాలని జకార్తా నిర్ణయం

జకార్తా, అక్టోబర్ 25 (రాయిటర్)

సింగపూర్‌తో పెరుగుతున్న వ్యాపారాన్ని తగ్గించుకోవాలని ఇండోనేషియా నిర్ణయించుకున్నది

సింగపూర్ లో ఇద్దరు ఇండోనేషియా వాణిజ్య ప్రతినిధులు పరిశీలనకు పురస్కరించుకొని ఇండోనేషియాలో చెలరేగిన విద్యార్థుల సింగపూర్ వ్యతిరేక ఆందోళన దృష్ట్యా ప్రభుత్వం పై విధంగా నిర్ణయించినది.

"సింగపూర్ ప్రభుత్వ దర్యాప్తు మన కక్షు తెలియచేసింది ఇండోనేషియా ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేసుకోవడం అన్న మా నిర్ణయాన్ని మరింత దృఢం చేసినది ని ఇండోనేషియా సహకారాలకు తిలుదిలియార్లో పేదు పరిశ్రమల సమావేశ ముగిసినతరువాత పత్రికావిలేరులతో అన్నారు.

రాజస్థాన్ ఎడారి నాగరికతకివి స్తరిల్లుతున్న సూచన

జోధ్‌పూర్, అక్టోబర్ 25

రాజస్థాన్ ఎడారిప్రాంతాలలో విస్తృతమైన వ్యాపిస్తున్నదని దానిని అరికట్టేందుకు శాస్త్రీయత పాటించాలని జోధ్‌పూర్ నిళ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ విన్న ఇక్కడ సదస్సులో అన్నారు.

ఎడారి వ్యాప్తి చెందడంవల్ల సుమారు 50 చదరపు మైళ్ళ పొరవంతమైన ప్రాంతం ఊపిరాడక్కుండా మారుతున్నదనిఅయన అన్నారు.

అడవులను నాటడం వంటి చర్యలు గైకొనకపోవడం ఈ దుష్ట పరిణామానికి కారణమని అయన అన్నారు.

బొగ్గుకోసం అడవులు తగలబెట్టడంపై నిషేధం అమలు

ప్రభుత్వ నిర్ణయంపై తిమ్మారెడ్డి వివరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 25

మద్రాసీ, ఇతరరాష్ట్రాలలో బొగ్గు అవసరాలకై తగల బెట్టే నిమిత్తం రాయలసీమ జిల్లాలలోని అడవులను ఇకముందు ప్రభుత్వం వేలం చేయదు.

ఆటవీశాఖామంత్రి శ్రీ వి. తిమ్మారెడ్డి, పంచాయతీరాజ్ మంత్రి శ్రీ కోట రామస్వామి, ఆటవీశాఖ ఉద్యోగుల సమావేశంలో నేటి ఉదయం యీ నిర్ణయం గైకొన్నారు.

ఆంధ్రప్రదేశ్ లో బొగ్గు అవసరాలకు అవసరమైనంత తవరకే అడవులలో చెట్లను తగులబెట్ట నిస్తారని శ్రీ తిమ్మారెడ్డి విలేఖరులకు చెప్పారు.

బొగ్గుకోసమని ఎంతో విలువైన ఆటవీశ సంపదను శాశ్వతం కేవలకోసంగా బొగ్గుకు మారుగా వంటచెరకుగా వాడటానికి కొత్తవస్తువులను కనుగొనడానికి కూడా కృషి చేయాలని శ్రీ తిమ్మారెడ్డి అన్నారు.

సైకెల్లి విగ్నెట్ కార్బొనేషన్ ఉత్పత్తిచేసే "బికో" పదతిపై ఎక్కువ పొగ రాకుండా ఉండేబొగ్గును తయారు చేయడానికగల అవకాశాలపై వీంగ రేడి అధికారులతో ప్రభుత్వం సంప్రతింపులు జరుపుతుందని ఆయన చెప్పారు.

"బికో" మద్రాసులోనే కాక ఆంధ్రప్రదేశ్ లో కూడా వాడుకలో ఉంది బొగ్గు నిల్వలు ఎక్కువై ఎలావదలించుకోవాలని చూస్తున్న సింగరేణి కూడా ఇట్టి పొగరాని బొగ్గుఎందుకు తయారు చేయ కూడదో అర్థం కావడంలేదని శ్రీ తిమ్మారెడ్డి అన్నారు.

గ్రామాలలో వంట చెరకుగా వాడడానికై సీమ తుమ్మచెట్ల పెంపకాన్ని ప్రోత్సహించవలసినదిగా గ్రామ సంబంధిత అధికారులకు సలహా ఇచ్చినట్లు ఆయన చెప్పారు ఈ చెట్లు తొందరగా పెరుగుతాయి, ఆటవీశాఖకూడా యీ చెట్ల పెంపకానికి సహాయం చేస్తుంది. బొగ్గు కోసమని అడవులలో చెట్లు నరకడంపట్టడాన్ని రాష్ట్ర ప్రభుత్వం పది సంవత్సరాల క్రిందటనే నిషేధించినది అయితే మద్రాస్ ప్రభుత్వపు విజ్ఞప్తి మేరకు యీ నిషేధాన్ని రాయలసీమ జిల్లాలలో అమలు చేయడంలేదు.

తెలుగుకథల హిందీ అనువాదాల సంపుటి ఆవిష్కరణ

హైదరాబాద్ అక్టోబర్ 25

హిందీలోకి అనువదించబడిన తెలుగు కథల సంపుటిని శ్రీ యల్. యన్. గుప్త ఆవిష్కరించారు.

ఆంధ్రసాహితి ఆధ్వర్యంలో వై. యం. సి. ఏ హాలులో శ్రీ గోపాలరావు ఎల్లోజీ అధ్యక్షతన జరిగిన సభలో ఈ గ్రంథాన్ని ఆవిష్కరించారు శ్రీ గుప్త తెలుగు సాహిత్యములోని ఉత్తమ గ్రంథాలను హిందీలోకి అనువదించవలసిన అగత్యము ఎంతో వుందని, బెంగాలీ మరాఠీ సాహిత్య విశాలమునకు ఎక్కువగా హిందీ అనువాదాలు తోడ్పడినవని అన్నారు.

శ్రీ గోపాలరావు ఎల్లోజీ ప్రసంగిస్తూ ప్రపంచంలోని వివిధ భాషల గ్రంథాలు ఆంగ్లభాషలోకి అనువదింపబడినందున ప్రసిద్ధి చెందినవని అదేవిధంగా తెలుగుభాష అభివృద్ధి చెందాలంటేపక్క హిందీలోకి అనువాదాలు జరగడం అవసరమని అన్నారు.

శ్రీ పాతుకూరి సాంబశివరావు ప్రసంగిస్తూ ఇదేవిధంగా త్వరలో తెలుగు మంచి అంగములోకి అనువదించిన కవితా కథాసంపుటాలు వెలువరించనున్నామని, చెప్పారు.

డాక్టర్ భీమ్‌సేన్ నిర్మల్ హిందీ కథల సంపుటిలో నిర్మల రచయితల మన అనువాదకులను పరిచయము చేశారు. ఆ తర్వాత కథా సాహిత్య పరిణామాలు విశదీకరించారు శ్రీ గోపాలరావు ఎల్లోజీ రచయిత లను, అనువాదకులను సన్మానించి హిందీ కథల పుస్తకాలు బహూకరించారు.

అమెరికన్ అధ్యక్షఎన్నికల్లో 740 లక్షల మంది వోటు చేయవచ్చునని అంచనా

ఈ సంవత్సరం అమెరికా సాధారణ ఎన్నికలలో 76 శాతం 40 లక్షలమంది వోటుచేయవచ్చునని దేశజనాభా లెక్కల సంస్థ అంచనావేసింది. అమెరికాలో వోటుఅర్హతగల వారిసంఖ్యలో అది 62 శాతం. 1984 నవంబరులోకూడా దాదాపు ఇదేశాతంలో వోటుచేశారు. ఆ సంవత్సరం రాబాయి 75 శాతం 10 లక్షలమంది వోటుచేశారు. ఆ ఎన్నికలలో రెండవ విజేతైన వారి గోల్ వాటర్ మీద గెలిచారు.

అమెరికాలో వోటింగు కు కొన్ని రాష్ట్రాలలో యాంత్రికపద్ధతి, మరికొన్నిమామూలుగా బ్యాలెట్ పత్రం మీద గురు పెట్టేపద్ధతి ఇంకా కొన్ని ప్రాంతాలలో కంప్యూటర్ తో వోటు చేసే పద్ధతి ఉన్నాయి.

ఉదహరణకు, కాలిఫోర్నియా రాష్ట్రంలో కొన్ని వోట పంచ్ కార్డులమీద గుర్తుపెట్టి ఎలెక్ట్రానిక్ కంప్యూటర్ లో దానిని కౌంటింగ్ తీసుకుంటారు. టెక్సాస్ రాష్ట్రంలోకొన్ని చోట్ల మామూలుగా బ్యాలెట్ పత్రం మీద గుర్తులు పెడతారు. న్యూయార్కులోవోటింగు యంత్రంలో ఒకమీట నొక్కితేచాలు వోటుపడుతుంది.

అమెరికాలో ఎన్నికలు రాష్ట్రాలవారీగా జరుగుతాయి. పోలింగ్ బూత్‌లమీద సూపర్ వైజర్లను ఈ శాఖ వారినినుపరించి నియమిస్తారు. దేశంలో 1,75,000కి పైగా పోలింగుమండలాలు ఉన్నాయి. వీటికి ఒక్కొక్కదానికి ఒక్కొక్క సూపర్ వైజర్ ఉంటాడు.

వోటు చేయటానికి ఏ రాష్ట్రంలో ఏపద్ధతిఉన్నా, అంతటా అది రహస్యంగా వేసేలాగా ఏర్పాటుఉంటుంది. పూర్వం ఈ రహస్యపద్ధతి ఉండేదికాదు. 19వ శతాబ్దిమధ్యలో అమెరికాలో వోటర్లు తమకు నచ్చినవారికి బహిరంగంగానే వోటుచేసేవారు. లేదా రాజకీయ పార్టీలు ముద్రించిఇచ్చిన బ్యాలెట్ పత్రాలమీద వోటుగురు పెట్టేవారు.

కార్మిక సంఘాలూ, పదిశరంపన్నిరణ సంఘాలు ఈపద్ధతివల్ల వోటర్లను ఒకేదిశలకు గురిఅయ్యేఅవకాశం ఉన్నదని శతాబ్ద దినిమార్చి రహస్య వోటు పద్ధతిని ప్రవేశపెట్టాలని అందోళన చేశాయి. 1900లో దేశంలోని అనేక రాష్ట్రాలు రహస్య వోటి గు పద్ధతిని ప్రవేశపెట్టాయి.

రాష్ట్రాలు రెండు ప్రాతిపదికన బ్యాలెట్ పత్రాలు వినియోగిస్తాయి. ఒకరకం పార్టీ ప్రాతిపదిక బ్యాలెట్ పత్రం. అది 30 రాష్ట్రాలలో ఉన్నది మిగతా రాష్ట్రాలలో పార్టీల వారీగా అభ్యర్థులపేర్లు పత్రంమీద ఉంటాయి. మరొకరకం పత్రంలో పదవులవారీగా అభ్యర్థులపేర్లు ముద్రించిఉంటాయి.

పార్టీపద్ధతి బ్యాలెట్ పత్రం వోటు చేయటానికి సులువుగా ఉంటుంది (ఒక వోటరు డెమొక్రాటిక్ పార్టీ అభ్యర్థులలో, రిపబ్లికన్ అభ్యర్థులలో వోటు చేసే పరిస్థితుంది) రెండవ పద్ధతిలో దానిలో ప్రతిఒక్క పదవికి విడివిడిగా ఏయే అభ్యర్థికి వోటుచేసేది నిర్ణయించుకోవాలి. దీనిలో వేరువేరు పార్టీల అభ్యర్థులకు వోట్లుచిలేవ అవకాశం ఉన్నది.

ఉదాహరణకు ఒకవోటు ప్రెసిడెంటు పదవికి ఒకపార్టీ అభ్యర్థికి, సెనెట్ సభ్యత్వానికి మరొకపార్టీ అభ్యర్థికి వోటుచేయవచ్చు.

ఈ సంవత్సరం ఎవరు వోటు చేసిరా యంత్రం ద్వారానే వోటుచేసే అవకాశం ఎక్కువగా ఉన్నది. ఈ యేడు వోటు చేసేవారిలో 40 శాతం సైగా యంత్రాలద్వారా చేయవచ్చునని ఒక వోటింగు యంత్రాల కంపెనీ ప్రతినిధి అంటున్నారు, కాగా 80శాతమంది బ్యాలెట్ పత్రంమీద గుర్తుపెట్టే పద్ధతిలో వోటు చేస్తారు.

ప్రపంచంలో మరికొన్ని ఇతర దేశాలలో కూడా వోటింగు యంత్రాలు ఉపయోగిస్తున్నారు. అయితే, అమెరికా వారు ఇవి ఉపయోగించినంత విస్తారంగా మరెక్కడా లేదు.

ఒక్కొక్క వోటింగు యంత్రం ఒక పోలింగ్ బూత్, బాలెట్ బూత్‌లోకి ప్రవేశించగానే తన మటుకు తెర వేసుకొంటాడు. అప్పుడు యంత్రం మీద తనకు నచ్చిన అభ్యర్థికి వోటువేసే మీట నొక్కుతాడు వోటు చేయగానే తెర తొలగించి వస్తాడు.

ప్రణాళికపై కాంగ్రెస్ వైఖరిస్పష్టం చేయాలని మిశ్రా విజ్ఞప్తి

న్యూఢిల్లీ, అక్టోబర్ 25 (పిటిఐ)

బాలుగల పంచవర్ష ప్రణాళిక గురించి కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ తనకుగల అభిప్రాయాన్ని వచ్చేవారం గోవాలో జరగనున్న ఎ. ఐ. సి. సి. సమావేశంలో వెల్లడించి నత వైఖరిని సభ్యులకు స్పష్టంగా తెలియజేయాలని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఉపనాయకుడు శ్రీ ఎస్. యన్. మిశ్రా నేడు కోరారు.

కాంగ్రెస్ పోలిటికల్ ఫోరమ్ ప్రముఖులలో శ్రీ మిశ్రా ఒకరు.

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ, కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ, కార్యవర్గం ఈ రెండు కార్యవర్గాలరంయిత్త సమావేశాలు ఏర్పాటుచేసి సంస్థాగతమైన వ్యవహారాలు చర్చించాలని కోరుతూ కాంగ్రెస్ పోలిటికల్ ఫోరమ్ ప్రతిపాదించిన తీర్మానానికి అనదికార తీర్మానాలలో రెండవస్థానం ఆలించినది

దేశ ఆర్థిక వ్యవస్థ, ప్రణాళికలు దేశంలో అంతరంగిక పరిస్థితి అంతర్జాతీయ వ్యవహారాలకు సంబంధించిన సమస్యల విషయం శ్రద్ధ చూపని విషయంలో ఏ ఐ సి సి సమావేశం వ్యవహారం అసంబద్ధంగా అవాస్తవికంగా తయారవుతుందని శ్రీ యన్. యన్. మిశ్రా నేడు హెచ్చరించారు,

మద్యనిషేధమూ, గాంధేయతత్వయత్నమూ కార్యక్రమం ఈ రెండింటిని మాత్రమే చర్చించడానికి ఈపారి ఏ.ఐ.సి.సి. సమావేశం ఏర్పాటు చేసినట్టు భావించరాదని అయన అన్నారు. ఏ ఐ సి సి సభ్యులసంఖ్య ఎంత హెచ్చినదంటే కేవలం అక్కడికిపోయి తిరిగి రాగడంతప్ప మరేమీని సాధించలేకపోతున్నారన్న అభిప్రాయం కలుగకుండా జాగ్రత్తపడాలని అయన అన్నారు.

చెకోస్లోవాకియా నుండి పోలిష్ సేనల నిష్క్రమణ ప్రారంభం

వార్సా, అక్టోబర్ 25 (డి పి ఐ)

చెకోస్లోవాకియా నుండి పోలిష్ సేనల నిష్క్రమణ ప్రారంభమైనట్టు పోలిష్ ప్రధాని ప్రకటించారు.

సేరి జగన్నాయకుల సంతాప సభ

హైదరాబాద్ అక్టోబర్ 25

కాచిగూడాలోని ముమ్మారుకావు విద్యార్థి వసతిగృహంలో ఈ నెల 27 తేదీ ఆదివారం సాయంత్రం 5గంటలకు స్వర్గీయ సేరి జగన్నాయకుల సంతాప సభ జరుగుతుంది. సభకు శ్రీ ఎస్. కృష్ణయ్య అధ్యక్షత వహిస్తారు.

కమ్యూనిస్టు వోటర్లను చెరగొట్టడమే

నిందితుల దాడి ఉద్దేశం

పోరుమళ్ళ హత్యకేసులో ప్రాసిక్యూషన్ వాదన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

నిజాబాద్, అక్టోబర్ 25

గత జనరల్ ఎన్నికలలో పోలింగ్ రోజున మారంపేట కాలూకాపోలు మళ్ల గ్రామంలో రాచకొండ రామచంద్రుడను అతివాద కమ్యూనిస్టు కార్యకర్త హత్యకేసులో నిందితులు జన్నారెడ్డి మధీర్ రెడ్డి, మాకల అమరవాదిరెడ్డి, మాకల అనిరుధరెడ్డి, అబ్దుల్ నబి మరో 16 మందిపై కాకలుగనిన అభియోగం విచారణ నిన్న ఇక్కడ సెషన్స్ జడ్జి శ్రీ చంద్రశేఖర్ రెడ్డి కోర్టులో ప్రారంభమైనది.

నిందితులందరూ తరుణవయస్కులే. నిందితులు సంఖ్య అధికంకాబట్టి కోర్టులో చోటు లేక కొందరిని ప్రేక్షకుల బెంచీలపై కూర్చోబెట్టారు. కేసు విచారణచూడాలంటే కనుమాహాలంతో పెక్కు గ్రామాలనుండి ఇక్కడికి వచ్చిన ప్రజలతో కోర్టుక్రిక్కిరిసిపోయినది.

రాచకొండ రామచంద్రుడు హత్యకేసు నిందితులైన ఈ వ్యక్తులు పోలింగ్ కాడు కమ్యూనిస్టు వోట్లగను చెదరగొట్టడం ఇదే కమ్యూనిస్టు పార్టీకి చెందిన పోలుమళ్ళ గ్రామసర్పంచ్ శ్రీ మారు నరసింహారెడ్డి పై తమకుగల కక్షతుపాధించుకోవడమే ఉద్దేశ్యం లక్ష్యాన్ని సాధించడానికి అక్రమంగా గుమికూడి దురాక్రమణ సారని కొందరు కమ్యూనిస్టులను గాయపర్చారని, మొదటినిందితుని వద్ద రెండవ నిందితునివద్ద ఎలాంటి ఆయుధాలు లేవని పేర్కొంటూ ప్రాసిక్యూషన్ వారు కాకలుగనిన అభియోగ పత్రాన్ని వ్యాయమూర్తి తొలుత చదివి వినిపించారు. అభియోగ పత్రం పూర్తిగా తెలుగులోకి తర్జుమాచేసి చెప్పారు. నిందితులు తాము నిర్దోషులమని వాదించారు.

పోలుమళ్ళ గ్రామానికి సర్పంచ్ అయిన శ్రీ మారం నరసింహారెడ్డి అతివాద కమ్యూనిస్టులని, హత్య చేయబడినవ్యక్తి శ్రీ రాచకొండ రామచంద్రుడు అతివాద కమ్యూనిస్టుపార్టీలో చురుకుగా పనిచేస్తున్న కార్యకర్త అని అభియోగపత్రంలో వివరించారు.

ఈ కేసులో ప్రథమనిందితుడు జన్నారెడ్డి మధీర్ రెడ్డి మారం వారపేటకాలూకాలో ఎర్రపాడు గ్రామనివాసి అని పాత్రికేయులు పలుకుకుడగల ప్రముఖ దేశముఖుడు మాకల అమరవాదిరెడ్డి, మాకల అనిరుద్ధరెడ్డి ఈ ఇరువురు సోలేపేట వాస్తవ్యులు మొదటి నిందితునికి ఈ ఇరువురు మేనలుళ్ళు ఈ కేసులో నిందితులందరూ కాంగ్రెసుపార్టీ కార్యకర్తలు. హత్యజరిగినగ్రామం పోలుమళ్ల గత జనరల్ ఎన్నికలలో తుంగతుర్తి శాసన సభ నియోజకవర్గంలో కలదు.

కాకాలాలంగా ఈగ్రామం కమ్యూనిస్టుపార్టీ ప్రాబల్యంలో ఉన్నది.

జనరల్ ఎన్నికలలో ఈ నియోజకవర్గ నుండి, అతివాదకమ్యూనిస్టుపార్టీ పక్షాన శ్రీ భీమిరెడ్డి నరసింహారెడ్డి కాంగ్రెస్ పక్షాన శ్రీ వి నరసింహారెడ్డి జనసంఘం పక్షాన శ్రీ మధుమాదన రెడ్డి శాసనసభ స్థానానికి పోటీచేసారు. 1967 సంవత్సరం ఫిబ్రవరి 21వ తేదీనాడు ఈనియోజకవర్గంలో పోలింగ్ జరిగింది. కాంగ్రెసు అభ్యర్థి వి. నరసింహారెడ్డి ఈ ఎన్నికలలో ఓడించి అతివాద కమ్యూనిస్టు అభ్యర్థి భీమిరెడ్డి నరసింహారెడ్డి గెలుపొందారు

ఎర్రపాడు గ్రామానికి దేశముఖ్ గా ఉన్న ఈ కేసు ప్రథమనిందితుడూ జన్నారెడ్డి మధీర్ రెడ్డి ఇప్పటికీ వ్యతిరేకంగా శ్రీ మారం నరసింహారెడ్డి 1960 సంవత్సరంలో ఈ గ్రామంలో కలుగిన సహకార సంఘాన్ని స్థాపించినందువల్ల ఈ ఇరువురిమధ్య పోరు ప్రారంభమయినది. అయితే మధీర్ రెడ్డి 1964 సంవత్సరంలో విడోవిధంగా ఈ సొసైటీని రద్దు చేయించి తన అనుచరులైన మహమ్మద్ గులామ్‌రసూల్, కృష్ణారావుల పేరట 1965-61 సంవత్సరంలో ఈ గ్రామ అప్పార్ మాస్టా తిమరోని తాను బినామీదారుగా వ్యవహరించ పూనినాడు.

1964 సంవత్సరంలో పంచాయతీ ఎన్నికలు జరిగినప్పుడు మధీర్ రెడ్డి ఈ గ్రామప్రజలలో చీలికలు కలిగించి, కాంగ్రెసుపార్టీ సానుభూతిపరుల బృందాన్ని వెలగొల్పాడు. మారం నరసింహారెడ్డికి పినతండ్రియైన మారం నారా ఇంద్రారెడ్డి ఈకాంగ్రెసుబృందంలో చేర్చుకొని. మారం నరసింహారెడ్డితో తదితర కమ్యూనిస్టు కార్యకర్తలతో ఈ ఎన్నికలలో పోటీచేసి ఈబృందం వారు ఓడిపోయారు.

కాంగ్రెసు తరపున పోటీచేసిన వారిలో పెక్కుమంది ఓడిపోయారు కమ్యూనిస్టులు గెలిచారు. మారం నరసింహారెడ్డి గ్రామసర్పంచ్‌గా ఎన్నికైనారు,

కల్లుగీత సహకార సంఘం రద్దు పంచాయతీ ఎన్నికలలో కమ్యూనిస్టుల గెలుపు ఈ రెండు జరిగినపాటిమండి గ్రామంలో కమ్యూనిస్టులు కాంగ్రెసు వాదుల మధ్య పెక్కుఘర్షణలు జరిగినవని ప్రాసిక్యూషన్ వారు పేర్కొన్నారు.

జనరల్ ఎన్నికల పోలింగ్ తేదీ సమీపించకొంది ఇరువర్గాలమధ్య ఘర్షణల సంఖ్య కొరుగుతూ వచ్చినది. ఒక వర్గంపై మరొకవర్గం ఫిర్యాదులు చాలుచేస్తూ వచ్చారు.

వాతుడు రామచంద్రు తదితర కమ్యూనిస్టులు శ్రీ మారం నరసింహారెడ్డి బాయకత్వాన తెల్లవారుజామున నే కొతగూడెం గ్రామానికి వెళ్ళి అక్కడ మామునూరు రాములు ఇంట్లో చేరి తమ పార్టీ సానుభూతి పరులకు పోల్ చిట్టీలు పంచిపెడి ఓటర్ల వమీకరణ ప్రారంభించారు. ఈ విషయం తెలిసిన నందితులందరూ సాయుధులై మామునూరి రాములు ఇంటికి వచ్చారు మొదటి నిందితుడు రెండవ నిందితుని వద్ద తుపాకులు ఉన్నవి, మిగతా నిందితులు చేత లాఠీలు ధరించి ఉన్నారు.

చేతిలో తుపాకులుఉన్న ఇద్దరు నిందితులు జీప్ కారులోవచ్చారు. ప్రాసిక్యూషన్ సాక్షులలో మొదటి సాక్షియైన శ్రీ మారం నరసింహారెడ్డి తదితర కమ్యూనిస్టులపై గురిపెట్టి తుపాకులు కాల్చి అక్కడనుండి పారిపోయారు.

ఈ నిందితులు అక్కడ మామునూరి రాములు ఇంటిపై దాడిచేయడమేగాక తలుపులు కాళాలు బద్దలుకొట్టి లోపలికి ప్రవేశించి రాచకొండ రామచంద్రుడు బలవంతంగా బయటికిలాగి లాఠీలతో కొట్టి కొట్టివారని ఈ దెబ్బలవల్ల రామచంద్రుడు అక్కడే మరణించాడని ప్రాసిక్యూషన్ వారు పేర్కొన్నారు.

గ్రామంలో కల్లుగీత సహకారసంఘం ఏర్పాటుచేసినందున మొదటి ముద్దాయి దేశముఖు మధీర్ రెడ్డి తన లాభాలు కోల్పోవడంవల్ల, సహకారసంఘాన్ని రద్దుచేయించడంవల్ల, పంచాయతీ ఎన్నికలలో కమ్యూనిస్టుల గెలుపువల్ల ఇరువర్గాలమధ్య స్పర్థలు ఎలా పెరుగుతూవచ్చినవి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ యం యస్ రాజలింగం సంగ్రహంగా చెప్పారు.

మొదటి నిందితుడు మధీర్ రెడ్డి పోలింగ్ రోజున కమ్యూనిస్టు ఓటర్లను చెదరగొట్టదలచినాడని పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ యం. యస్. రాజలింగం అన్నారు.

గత కార్మికుడు మామునూరి రాములు. అర్. గోపయ్య, పిచ్చమ్మలను ముగురు ప్రాసిక్యూషన్ సాక్షులను ప్రశ్నించి పరీక్ష చేసారు ఈ సాక్షులలో పిచ్చమ్మ ఎదురుతిరిగినట్టు చెల్లదైనది. ఆమె తాను కమ్యూనిస్టువని చెప్పుకున్నది. అయితే రామచంద్రుడు ఎవరుకొట్టినది. తుపాకీ పేల్చినదిఎవరో ఆమె చెప్పలేకపోయినది అయితే రాచకొండ రామచంద్రుడు కర్రలతో రోకళ్ళతో కొట్టివారని రామచంద్రుడు అక్కడికక్కడే మరణించాడని మాత్రం ఆమె చెప్పారు.

కాంగ్రెసు వాదుల భయానికి నిజం చెప్పకుండా అబద్ధం చెబుతున్నారా? అని పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రశ్నించగా అలా చేయి లేదని ఆమెనమాధాన మిచ్చారు. నిందితుల తరపున వాదించిన న్యాయవాది అయ్యప్పరెడ్డి ఆమెను ప్రశ్నలు పరీక్ష చేసారు.

రాష్ట్రంలో భారీ ఎత్తున మెట్ట పరి సేద్యానికి ఏర్పాటు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 25

రాష్ట్రంలో భారీఎత్తున మెట్ట పరి పంట సేద్యాలని ప్రతిపాదించారు. మెట్ట పరిసాగు చెయ్యడానికి అయ్యే ఖర్చు తక్కువ దిగుబడి ఎక్కువ. జాగ్రత్తసహకార అయకట్టులో 60 వేల ఎకరాలలో మెట్ట పరి సేద్యం చేపట్టారని కలిపం ఎంతో ప్రోత్సాహకరంగా ఉన్నదని వ్యవసాయ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి చెప్పారు. మెట్ట సేద్యంలో పాలుకు మూడు పంటలు పండుతున్నవని అయన అన్నారు.

కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రి శ్రీ అన్నాసాహెబ్ షిండే గతవారం రాష్ట్రంలో పర్యటించినప్పుడు మెట్ట సేద్యాన్ని చూసి ఎంతో ప్రశంసించారని మంత్రి చెప్పారు.

మెట్ట సేద్యంలో ఇరిగేషన్ వాటా కోసం పాన నీటిని ఆధారపడకూడదని వానలు సకాలంలో పడని పక్షంలో పంట కాలువల నుండి నీరు పెడతారని శ్రీ తిమ్మారెడ్డి వివరించారు. సూమూలు వ్యవసాయంలో వాడే నీటిలో మూడవ వంతు నీరు యీ సేద్యానికి సరిపోతుందని చెప్పారు.

కె.సి. కెనాల్ మధ్య పెన్నార్ కాలువల ప్రాంతి రైతులను కూడా యీ మెట్ట సేద్యం చేపట్టవలసినదిగా ప్రోత్సహించగలమని అయన అన్నారు.

ఆధునిక సౌకర్యాలతో గుజరాత్‌లో నూతన గ్రామాల నిర్మాణం

అహమ్మదాబాద్, అక్టోబర్ 25 (పి. టి. ఐ)

దక్షిణ గుజరాత్‌లో ఇటీవల వరదలలో కొట్టుకు పోయిన గ్రామాలలో ఆధునిక సౌకర్యాలుగల మాతవ గృహాలు నిర్మిస్తారు.

గుజరాత్ ప్రభుత్వ ప్రతినిధులు, వరద ప్రాంతాలలో సహాయక చర్యలు అమలు చేస్తున్న స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు చేదిక్కడ సమావేశమై యీ మేరకు నిర్ణయంగైకొన్నారు. ముఖ్యమంత్రి శ్రీ హితేంద్ర దేశాయ్ సమావేశానికి అధ్యక్షత వహించారు.

వరదల ఫలితంగా వచ్చిన సౌకర్యం కోల్పోయిన వారికి ఇళ్ళస్థలాలు కేటాయిస్తారు. కొత్త గ్రామాల నిర్మాణానికి గాను ప్రభుత్వం స్థలాలు సేకరిస్తున్నది. ఈ నూతన గ్రామాలలో అటల స్థలాలు కమ్యూనిటీ కేంద్రాలు స్కూలు భవనాలు రోడ్లు, మంచినీటి సౌకర్యాలు కూడా ఉంటాయి. గ్రామాలలో నిర్మించే ఇళ్ళు అన్నీ ఒకే సమానాలలో ఉంటాయి. గుజరాత్ వరద బాధితుల సహాయనిధి కోటి 36 లక్షలకు చేరినదని ముఖ్యమంత్రి చెప్పారు.

నేతాజీ దీక్షా సాహసాలు నేటి తరానికి అనుసరణీయం

ఆజాద్ హింద్ ప్రభుత్వ రజతోత్సవాలలో ప్రజలకు నాయకుల ఉద్బోధ

సంగారెడ్డి, అక్టోబర్ 25

మెదక్ జిల్లా జనసంబంధకాళాధ్యక్షుల్యాన "ఆజాద్ హింద్ కాత్కాలిక ప్రభుత్వ" రజతోత్సవాలు అక్టోబర్ 21న సంగారెడ్డిలో అత్యైభవంగా జరుపబడినవి.

ఈ సందర్భంలో జరిగిన సభకు జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ పి. జగపతిరావు అధ్యక్షత వహించారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ అగ్రశ్రేణికి చెందిన అక్షరక్షర దేశభక్తుడనియు, కార్యదీక్షత చిత్తశుద్ధి క్రమశిక్షణ, త్యాగనిరతికి ఆ మహాపురుషుడు పెట్టనిది పేరని, ఈ నాటి తర యువతరానికి ఆ మహాపురుషుని అడుగుజాడల్లో పయనించి దేశసేవ చేయాలని ఉద్బోధించారు.

జిల్లా జనసంబంధకాళాధ్యక్షుల సహాయాధికారి శ్రీ యస్. దొరస్వామిరెడ్డి స్వాగతం చెపుతూ నేతాజీ వంటి మహాపురుషుల ప్రపంచంలో అరుదుగా అవతరిస్తారని వారు మరణించి చాలకాలం జీవులేనియు, నేతాజీ ప్రదర్శించిన పద్ధతులు సాహస పంథాలను తిని ఈ నాటి యువకులు అదర్శంగా తీసుకొని ముందుకు సాగ నిలవాలని అన్నారు.

జిల్లాపరిషత్తు ఉపాధ్యక్షుడు శ్రీ పి. సాంబశివరావు ఉపన్యసిస్తూ, భారత భూమిలో పెక్కుమంది మహాపురుషుల జన్మించారని వారందరిలో అగ్రగణ్యుడు నేతాజీలోనిని, ఆయన బాల్యదశనుండే దేశభక్తిని ప్రేమించడం దేశస్వాతంత్ర్య సమరానికి పురుడులు పోయడం ప్రారంభించారనీ అన్నారు.

పరిషత్తు ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ అబుల్ సుజీద్ సిద్దీకి మాట్లాడుతూ, ఈ నాటి విద్యార్థులకు సుభాష్ చంద్రబోస్ ఆదర్శనీయుడైన దేశభక్తుడు కార్యశూరుడనని ఆ మహానీయుడు చూపిన దేశభక్తి, కార్యదీక్ష, సాహసం ప్రపంచాన్నే ఉప్పొంగలుగించినవని అటువంటి దేశభక్తుని అడుగుజాడల్లో మనం వయసులోనే మన స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవడానికి కంకణధారులు కావాలని ప్రజలనుద్బోధించారు.

వక్తృత్వపు పోటీలు, వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు శ్రీ పి. జగపతిరావు బహుమతులను, యోగ్యతాపత్రాలను పంచి పెట్టారు.

ఆ పాటిలాగే శ్రీ అబుల్ సుజీద్ సిద్దీకి అధ్యక్షతన కవి సమ్మేళనం, ముషాయిరా యేర్పాటుచేసారు. శ్రీయుతులు దేవి ప్రసాద్, గౌరి శట్టి మురహరిశర్మ, ముదిగొండ అంగీరసశర్మ, సి. హెచ్. నారాయణ వయ్యాడి గులామ్ మహమ్మద్, జానక్ ప్రసాద్ మహమూద్, సయ్యాడి అబ్దుల్ రహ్మాన్, మహబూబ్ బలిఖాన్, మహమ్మద్ అబుల్ హసన్, మొహియుద్దీన్ ప్రభృతులు నేతాజీ సుభాష్‌లోని గొప్పతనాన్ని గూరి ప్రశంసిస్తూ తాము రచించిన కవితలను వినిపించారు.

శ్రీ దొరస్వామిరెడ్డి వందన సమర్పణ గావించారు.

సర్వంపేట

వరంగల్ జిల్లా సర్వంపేటలో ఈనెల 21వ తేదీన ఆజాద్ హింద్ ప్రభుత్వ రజతోత్సవాల సందర్భంలో హరిజన జనవాడలో శ్రీ గంటా ప్రభాకరెడ్డి అధ్యక్షతన జరిగినసభలో సర్పంచ్ శ్రీ రామచంద్రయ్య శాసనపత్రుడు శ్రీ సుదర్శనరెడ్డి ప్రభృతులు నేతాజీ జీవిత విశేషాలను వివరించారు.

నాతుకూరు

నల్గొండ జిల్లా నాతుకూరులో ఈనెల 21వ తేదీ ఆజాద్ హింద్ ప్రభుత్వ రజతోత్సవాలు వైభవంగా జరిపారు. ఉదయం ప్రభాతభేరి, జాతీయ గీతం, పతాకావిష్కరణ జరిగినది.

సర్పంచ్ శ్రీ కె. రాజమల్లారెడ్డి అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో స్థానికపాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ పాశర్ రెడ్డి జనపద పరిషత్ అధికారి శ్రీ రామారావు, శ్రీ గౌస్ద్దీన్, శ్రీ యాదగిరి శ్రీ భద్రాచారి ప్రభృతులు ఆజాద్ హింద్ ఫౌజ్ చరిత్రను నేతాజీ జీవిత విశేషాలను వివరించారు.

తిరుమలాయపాలెం

ఖమ్మంజిల్లా తిరుమలాయపాలెంలో గత సోమవారంనాడు ఆజాద్ హింద్ ప్రభుత్వ రజతోత్సవాల సందర్భంలో ప్రభాతభేరి ఆటలపోటీలు బహిరంగసభ జరిగినవి. సభకు స్థానిపాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ టి. శ్యామ మోహనరావు అధ్యక్షత వహించారు

శ్రీయుతులు కరకరశాస్త్రి, వెంకట రత్నమ్ ప్రభృతులు నేతాజీ సాహస గాథలను వివరించారు.

భీమగల్లు

నిజామాబాద్ జిల్లా భీమగల్లులో ఆజాద్ హింద్ ప్రభుత్వ రజతోత్సవాల సందర్భంలో ఈనెల 21వ తేదీన ఉదయం నేతాజీ చిత్రపటాన్ని ఊరేగించారు. సర్పంచ్ శ్రీ జి. సుదర్శనరావు అధ్యక్షతనజరిగిన బహిరంగసభలో శ్రీ హనుమంతరావు నేతాజీ జీవితాన్ని సంగ్రహంగా చెప్పారు.

జగిత్యాల

జగిత్యాల పంచాయతీ సమితివారు ఈనెల 21వ తేదీన స్థానిక మున్సిపల్ కౌన్సిల్ మీటింగ్ హాల్‌లో 'ఆజాద్ హింద్ ప్రభుత్వస్థాపన రజతోత్సవసభ ఏర్పాటుచేసారు. ఈసభకు మునిసిపల్ కౌన్సిల్ వైస్ చైర్మన్ శ్రీ కె. రామకృష్ణయ్య అధ్యక్షత వహించారు. ఈ సభకు ప్రభుత్వ అధికారులు, పురప్రముఖులు పెక్కుమంది, హాజరైనారు.

పంచాయతి సమితి అధ్యక్షులు శ్రీ యస్. రాజేశ్వరరావు, సమితి విద్యాశాఖ నిన రచాదికారి శ్రీ కాశ్యపుర్ నేతాజీ సుభాష్ చంద్రబోస్ జీవిత చరిత్రను వివరించారు. శ్రీయుతులు యం. కైలాసపతి, దారం పురుషోత్తం, బిట్టు గోపాల్ మల్లేశ

వచ్చే ఆరుమాసాలకు పరపతివిధానం యథాతథం

రిజర్వుబ్యాంకు గవర్నరు ప్రకటన

బొంబాయి, అక్టోబర్ 25 పి.టి.ఐ

నవంబరునుండి మొదలుకొని వచ్చే ఆరుమాసాలకు అనగా బి.సి పరపతివిధానంలో ఎట్టిమార్పులు ఉండవు-అని రిజర్వు బ్యాంకు గవర్నరు శ్రీ ఎల్.కె. ఝా నేడు పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ అన్నారు.

ప్రతి, పద్మ్రవరిశ్రమకు బ్యాంకులు ఆశోధికంగా సహాయం చేయాలని ఆయన అన్నారు.

ముఖ్యంగా మానవ అభివృద్ధి కార్యక్రమాలకోసం వాణిజ్య బ్యాంకులు స్వల్పకాలిక మధ్యకాలిక రుణాలు మంజూరు చేయగలవని చిల్లర వ్యాపారానికి, అభివృద్ధి పనులకు రుణసహాయం చేయాలన్న సూచనకు వాణిజ్య బ్యాంకులు మరుఖంగా వున్నాయని శ్రీ ఝా అన్నారు

ఇటీవల గడురోజులు గడిచినకొలది కళ్యాణ ఇప్పుడు బ్యాంకుల ఆదాయ వనరుల పరిస్థితి మెరుగుగా వేకుందని ఆయన అన్నారు.

వ్యవసాయానికి, చిన్నతరహా పరిశ్రమలకు రుణసహాయం చేయాలని జాతీయ పరపతిమండలి తీసిన సూచనల దృష్ట్యా రిజర్వుబ్యాంకు వాణిజ్య బ్యాంకులతో అరిపిన చర్చలవల్ల గవర్నరు సంతృప్తి ప్రకటించారు.

పరిశ్రమలకే అణుశక్తి పదార్థం అమ్మకానికి ఏర్పాట్లు

న్యూయార్కు, అక్టోబర్ 25

అమెరికా మొట్టమొదటిసారిగా అరుదైన అణుశక్తి పదార్థాన్ని అమ్మకానికి పెడుతున్నది. వైద్యానికి, తదితర పరిశ్రమలకు ఈ పదార్థం అతికీలకమైనది

ఈ పదార్థం పేరు కాలిఫోర్నియమ్ 252. ఇది చాల అరుదైన పదార్థం. పరిశోధన సంస్థలకు ఈ పదార్థాన్ని అరువుగా కూడా అందజేయగలమని అమెరికా అణుశక్తి కమిషన్ చైర్మన్ డాక్టర్ గ్లెన్ టి. సీబర్గ్ చెప్పారు.

ఈ పదార్థం చాల ఖరీదైనది. ఒక పౌండు (454గ్రాములు) ఖరీదు. 45,000డాలర్లు చొప్పున అయితే, సంవత్సరానికి ఒక గ్రాము లెక్కనుత్పత్తి చేయటానికి ఇంకా చాలా కాలం పడుతుంది. మొదట్లో ఒక గ్రాము లోపటి యేవి మాత్రమే దీనిని అమ్ముతారు. ఈ స్వల్ప మొత్తంలో సదోవంటు ఖరీదు 100 డాలర్లు ఉంటుంది.

ఈ కాలిఫోర్నియమ్-252ను కనుగొన్న వారిలో డాక్టర్ సీబర్గ్ ఒకరు ఇది మూల పదార్థం-98 మంచి కృత్రిమంగా సృష్టించిన ఐసోటోపు. పరీక్షతిలో అది లేదు. ఇతర రేడియో ఐసోటోపుల లాగానే దీనినిఅణుశక్తి ఉత్పాదన యంత్రంలో తయారు చేస్తారు. డాక్టర్ సీబర్గ్ ఈ విషయాలు వివరించారు.

ఈ అపురూప పదార్థపు ఉపయోగాల కనకాలను గురించి చెబుతూ డాక్టర్ సీబర్గ్ ఈ పదార్థం అతి స్వల్పమొత్తం ఒక లోలు మాదిలో పెట్టి దానిరేత ఇప్పుడు పెద్ద రియాక్టర్ చేస్తున్న పని చేయించవచ్చునని అన్నారు. అమెరికన్ అణుశాస్త్రజ్ఞుల సంఘం మ్యాగజీన్ కు రాసిన వ్యాసంలో ఈయన ఈ మాట చెప్పారు.

ఈ కాలిఫోర్నియమ్-252 న్యూట్రాన్ లనేక ఉత్పత్తి అయిన రేడియేషన్ కాన్సర్ చికిత్సకు ఉపయోగపడవచ్చునని అభిప్రాయపడ్డారు. ఈ కాలిఫోర్నియమ్ 252 మూల పదార్థాలను కాన్సర్ ట్యూమర్ మూలంపై పెట్టి న్యూట్రాన్ కిరణపుంజాన్ని ఉపయోగించటానికి ఉన్న పెద్ద అవరోధాన్ని తొలగించవచ్చు అనవరోధం నిమిషంలో కాన్సర్ గ్రంథిలోకి దీనిని పంపేటప్పుడు చర్మానికి గాని, మధ్యలోఉన్న టిష్యూలకు గాని ప్రమాదం తగలదు.

అణుశక్తి కమిషన్ కాలూకు ఉత్పత్తి విభాగం డైరెక్టర్ ప్రొఫెసర్ ఏ. కారిసెస్కి ఈ కాలిఫోర్నియమ్ 252 పదార్థంలో 18మిలిగ్రాముల వరకు ఉచితంగా పరిశోధన సంస్థలకు అందజేయాలని అనుకుంటున్నట్లు అరువుగా ఇస్తుతానికి మరో అయిదు మిలిగ్రాములు ఓరిడ్జ్ నేషనల్ లేబరేటరీకు పంపి అలి చగలదని అభిప్రాయపడ్డారు.

కాన్సర్ పరిశోధనలో ఈ కాలిఫోర్నియమ్ 252 విలువలను గురించి డాక్టర్ హార్లర్ అట్కిన్స్ (బూక్ హావెన్ నేషనల్ లేబరేటరీ) చెప్పారు. రేడియమ్-తో పోలిస్తే దానిలో వెయ్యవ వంతు మాత్రమే. దానికి సమమైన రేడియేషన్ ఇది అనిపించి చేయగలదని చెప్పారు.

దీనివల్ల ఇంకా ఇతర ఉపయోగాలు కూడా ఉన్నాయని డాక్టర్ అట్కిన్స్ చెప్పారు దీనిని పన్నని తీగెగా పూసి ఒకగొట్టం లోపలనిండా ముక్కుతిని కాన్సర్ టిష్యూల నివారణకు ఉపయోగపడేటట్టు చూడవచ్చు అన్నారాయన. ఇది దీనిలో ముఖ్యాంశమన్నారు.

అమెరికా షరతులు సమ్మతించలేదని హానోయ్ ప్రకటన

హో చాంగ్, అక్టోబర్ 25 రాయిటర్

ఉత్తర వియత్నామ్‌పై బాంబుల దాడుల విరమణకు అమెరికా విధించిన షరతులలో కొన్నింటిని తాము అంగీకరించినట్లుగా ప్రచారంలో ఉన్న వార్త అసత్యం హానోయ్ నేడు ఖండించినది.

హానోయ్ రేడియో ప్రకటనలో స్పష్టంగా ఈ అంశమను ఉత్తర వియత్నామ్ వార్తా సంస్థ జారీ చేసింది.

అమెరికా షరతులను తాము అంగీకరించామనడం కేవలం అసత్యమని, ప్రపంచాన్ని తప్పుదారిపట్టించడానికి ఉద్దేశించినదని అధికార ప్రకటన పేర్కొంటున్నది.

ఫిజీ దీవులలో సుహృద్భావపర్యటనకు హోథీ ప్రయాణం

న్యూఢిల్లి అక్టోబర్ 25 (పి.టి.ఐ)

కేంద్ర కార్మిక; పునరావాసశాఖల మంత్రి శ్రీ జైసుఖ్‌లాల్ హాథీ నేడు ఫిజీకి సుహృద్భావ పర్యటన కార్యక్రమంపై బయల్దేరారు.

అక్టోబరు 29న ఆయన ఫిజీచేరుకుంటారు. మార్నుధ్యలో 26న ఆయన కౌలాలంపూర్ లో అగుతారు.

ఫిజీ దీవులలో 5 రోజులకాలాన్ని ఆతిథ్యాతి థ్యం పొందిన తరువాత ఆయన న్యూఢిల్లికి తిరిగివస్తారు.

బెంగాల్ వరద బాధితులకు సైన్యం సహాయం

కలకత్తా, అక్టోబర్ 25 (పిటిఐ)

ఉత్తర బెంగాల్‌లో వరదబాధితుల సహాయక కార్యక్రమం సైన్యం గుర్తించి, గుడారాలు సమకూర్చింది.

40,000 ప్యాకెట్లు 80,000 దుప్పట్లు, 15000 బ్రాంకెట్లు, 7000 రెయిన్‌కోట్లు, 26,000 ఉలెన్ స్వెటర్లు సైన్యం ఇచ్చినవాటిలో ఉన్నాయి. సైనిక ఇంజనీర్లు రోడ్లమరమ్మతులు పాల్గొన్నారు.

వచ్చే సంవత్సరంలో సాధారణ సెలవులు: అధికార ప్రకటన

హైదరాబాద్, అక్టోబర్ 25

తమ అధీనంలోని కార్యాలయాలన్నీ 1969వ సంవత్సరంలో అన్ని ఆదివారాలలోనూ మూసి ఉంచాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వు చేసింది. 1969వ సంవత్సరంలోని అన్ని నెలలలోని రెండవ శనివారాలలోనూ ఇతర యీ కింద పేర్కొన్న రోజులలోనూ రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలకు సాధారణ సెలవులు ఉంటాయని కూడా ప్రభుత్వం ప్రకటించినది.

సంవత్సరాది జనవరి 1. భోగి 13, సంక్రాంతి 14, మహాశివరాత్రి ఫిబ్రవరి 16 ఖర్జీద్ (ఈదుజియా) 27 వసంతపంచమి 5. ఉగాది 19 శ్రీరామనవమి 27 మొహర్రం 29, మిలాదున్ నబి మే 29. స్వాతంత్ర్యదినోత్సవం ఆగస్టు 15 అన్నమ్మమి సెప్టెంబర్ 4, వినాయక చతుర్థి మే 15. మహాత్మా గాంధీ జయంతి అక్టోబరు 2, దుర్గాష్టమి 18, విజయదశమి 20 దీపావళి నవంబర్ 10, గజ్జాన్ ఈదుల్ ఫితర్ డిసెంబర్ 11, క్రిస్మస్ 25.

దీనిని పేర్కొన్న పండుగలు ఇదివరకే సాధారణ సెలవులుగా ప్రకటించి ఉండిన రోజులలో వచ్చినందున వాటిని సాధారణ సెలవుల జాబితాలో చేర్చలేదు. రివిజన్ దినం జనవరి 26 మహర్నవమి అక్టోబరు 19, నరక చతుర్దశి నవంబర్ 9 అదివారాలలో వచ్చినవి.

రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు 1969వ సంవత్సరంలో పైన తెలిపిన సాధారణ సెలవులతో పాటుగా దీనిని పేర్కొన్న పండుగల సందర్భంలో కూడా సమమతతో నిమిత్తం లేకుండా తమ యిష్టాన్ని బట్టి మూడింటికి మించకుండా సెలవులు తీసుకోవచ్చు ఈ సెలవులు తీసుకోవడానికు దుగా తెలిపి పూర్వకంగా అనుమతి కోరవలసి ఉంటుంది. ప్రభుత్వ పని ఒకటి దృష్ట్యా ఉద్యోగి హాజరుగా ఉండడం అవసరమనుకుంటే తప్ప సాధారణంగా కార్యాలయానికు సెలవు మంజూరు చేయవలసిన అధికారంగల అధికారి యీ సెలవులను మంజూరు చేస్తారు.

ఈ సాధారణ సెలవులు రాష్ట్ర ప్రభుత్వ అధీనంలోనే పారిశ్రామిక సంస్థలకూ పబ్లిక్ సెక్టర్ సంస్థలలోని పనివారలకూ రాష్ట్రంలోని విద్యా సంస్థలకూ యథాతథంగా వర్తించవని కూడా ప్రభుత్వం ఉత్తర్వు చేసింది. వీటికి వర్తించే సెలవులకు సంబంధించి, అటూ పరిపాలనా శాఖలు వేరుగా ఉత్తర్వులు జారీ చేసాయి.

అచ్చిక సెలవులు

1969 వ సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు వర్తించే అచ్చిక సెలవుల జాబితా:- 1. శనివారం- జనవరి 16 హోలీ మార్చి 4 మొహర్రం 9వ రోజు- మార్చి 28 మహావీర జయంతి- మార్చి 31. గుడ్ ఫ్రైడే- ఏప్రిల్ 4. తమిళసంవత్సరాది- ఏప్రిల్ 14 రదీయస్ సాని- జూన్ 27. బక్రీద్ ఆగస్టు 26. అవని అవిట్టం, శ్రావణ పూర్ణిమ ఆగస్టు 27. పార్శీనూతన సంవత్సరాది ఆగస్టు 29. ఖురాదేసాల- అక్టోబర్ 1. మిలాదున్ నబి- సెప్టెంబరు 8మలెమిలెనెనాక్- అక్టోబరు పటేలబాలా- అక్టోబరు-27. అయుధపూజ విజయదశమి- సెప్టెంబరు 5. వైకుంఠ చతుర్దశి- డిసెంబరు 19, క్రిస్మస్ ఈవ్- డిసెంబరు 24, బాక్సింగ్ డే- డిసెంబరు 26.

శ్రీజయంతి (సెప్టెంబరు 4). మహాలయ అమావాస్య (అక్టోబరు 11). గురుపూజ్ జన్మదినం (నవంబరు 28), వినోబాదారు (డిసెంబరు 7) పండుగలు యిదివరకే సాధారణ సెలవులుగా పరిగణించబడినవి అక్కడ వచ్చినందునవాటిని అచ్చిక సెలవుల జాబితాలో చేర్చలేదు.

విరాళంగా వచ్చిన అమెరికన్ గోధుమ విక్రయిస్తున్న ముఠా సభ్యుల అరెస్టు

హైదరాబాద్, అక్టోబర్ 25 [ఎ.యస్.యస్]

అమెరికా మండి విరాళంగా వచ్చిన అహార పదార్థాలను విక్రయిస్తున్న "ముఠా"ను పోలీసులు పట్టుకున్నారు.

ఈ సందర్భంలో ఇంతవరకు విజయవాడ, హైదరాబాదులలో ఆరుగురిని అరెస్టుచేసినట్టు పోలీసు ప్రత్యేకవిభాగం సూపరింటెండెంట్ శ్రీ గురుబారావు నేడు విలేఖరులకు తెలిపారు. సి.ఎ.ఎస్.ఎ. అనే సంస్థనుండి యీ వ్యక్తులకు సరఫరాలు అందుతున్నాయని ఆయన తెలిపారు.

విరాళంగా వచ్చిన పదార్థాలు విక్రయించినట్టు సంఘటనలు ఇటీవల జరుగుతున్నాయని, కాని ముఠాను పెంపొందించగా యీ వ్యక్తులు బయట పడ్డారని చెప్పారు.

సుమారు పదివస్తాల ఎర్ర గోధుమలతో విజయవాడ వెడుతున్న లారీని నరూర్ నగర్ వద్ద పట్టుకున్నారు. ఈ గోధుమ రవాణా చేస్తున్న వ్యక్తిని అరెస్టుచేసారు. ఆ వ్యక్తి ఇచ్చిన సమాచారంపై స్థానిక కళాశాల విద్యార్థిని అరెస్టు చేసారు. అతని గిడ్డంగులను పరిశీలించారు. ఉన్నత పదవిలో ఉన్న ఒక దళారిద్వారా ఆ విద్యార్థికి యీ పరకు అందుతున్నది కొద్ది రోజుల క్రితమే విజయవాడకు ఎక్కువ పరకు గోధుమలు వచ్చినట్టు కూడా వారు సమాచారం ఇచ్చారు. విజయవాడలో ఎవరికి యీ గోధుమలు విక్రయించినదీ కూడా వారు వివరాలు చెప్పారు.

ఉన్నతాధికారంలో ఉన్న యీదళారిని పోలీసులు ప్రశ్నించి అతని వద్ద ఉన్న వివరాలను స్వాధీనం చేసుకున్నారు.

పోలీసులు 2056 బస్తాల "ఎల్గార్" గోధుమలు 120 బస్తాల ఎర్రగోధుమలు 56 బస్తాల రవ్వ, 180 టిన్నులపొడి యీ మధ్య స్వాధీనం చేసుకున్నారు.

"కళా సాగరం" ప్రథమ వార్షికోత్సవం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 25

సమాజంలోని వివిధ వర్గాలకు సమైక్య పరచే సాంస్కృతిక సంస్థలకు ప్రభుత్వ అన్నివిధాలా ప్రోత్సహించాలని గవర్నరు శ్రీ ఖందూభాయి దేశాయి నేడిక్కడ నిజాం కాలేజీ హైస్కూల్ మైదానంలో "కళాసాగరం" అనే సమైక్య సాంస్కృతిక సంస్థ ప్రథమ వార్షికోత్సవాన్ని ప్రారంభించారు.

ఆయన ఒక ప్రత్యేక సందేశం కూడా ఆవిష్కరించారు.

సోదరభావాన్ని పెంపొందించడం కార్యక్రమంలో పాల్గొంటున్న వారికి యీ సందర్భంలో ఆయన పిలుపునిచ్చారు.

కళాసాగరం వంటి సంస్థలు సమాజంలో సమైక్యతాభావానికి శక్తివంతమైన సాధనం నిర్వహిస్తూ కళలను సంగీతాన్ని అభివృద్ధి పరచాలని గవర్నరు కోరారు.

"కళాసాగరం" అధ్యక్షుడు, ఆంధ్రభూమి జనరల్ మేనేజరు శ్రీ కె.అర్. విష్ణు గవర్నరుకు స్వాగతం చెప్పారు. సభలో లలితకళలను అభివృద్ధి పరచడానికి కళాసాగరాన్ని స్థాపించడం జరిగిందన్నారు.

చక్కని హిందుస్థాని, కర్ణాటక సంగీతం కార్యక్రమాలు ప్రదర్శించడం ద్వారా "కళాసాగరం" సంగీత కళా ప్రియుల నేవరయగలదని ఆయన తెలిపారు.

శ్రీ ఎస్. ఎ. కృష్ణారెడ్డి వందన సమర్పణ చేసారు.

తన్నీరు శ్రీనివాస్ రావుపేట పటాభిషేకం కార్యక్రమం జరిగింది.

ఉప రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి, ప్రధాని నివాసాలయం, కేంద్ర సమాచార, ప్రసారశాఖమంత్రి శ్రీ కె. కె. షా, మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఎస్. రాధాకృష్ణన్, జనసంబంధ మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ అభినందన సందేశాలు పంపారు.

రొడీషియాపై బ్రిటన్‌కు సమితి విజ్ఞప్తి

ఐక్యరాజ్యసమితి, అక్టోబర్ 25 (ఎ.ఎఫ్.పి.)

రొడీషియాలో సంపూర్ణ స్వేచ్ఛతో ఎన్నికలు జరిపి, మెజారిటి పాలనకిస్తే దాన్ని రొడీషియాకు స్వాతంత్ర్య ప్రకటన చేయరాదని బ్రిటన్‌ను కోరుతూ సమితి ధర్మకర్తల సంఘం నేడు అత్యధిక మెజారిటితో తీర్మానాన్ని ఆమోదించినది. తీర్మానానికి అనుకూలంగా 87 వోట్లు, వ్యతిరేకంగా రెండు వోటు వచ్చాయి.

వెనుకబడిన తరగతుల కమిషన్ పర్యటన

హైదరాబాద్, అక్టోబర్ 25

ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల కమిషను నేడు 1968 అక్టోబర్ 28 నుంచి నవంబర్ 5 వరకు మెదక్, మహబూబ్‌నగర్, కర్నూలు, అనంతపురం జిల్లాలలో పర్యటిస్తారు. వీరు అక్టోబర్ 28వ తేదిన నంగారెడ్డి, 29న సిద్దిపేటలో వాజ్మయాలు ఇవ్వదలచిన వ్యక్తుల నుండి వీటిని స్వీకరిస్తారు 31వ తేది ఉదయం కల్వకుర్తి వెళ్ళారు అక్కడ మధ్యాహ్నం మహబూబ్‌నగర్ లో వాజ్మయాలు తీసుకుంటారు, వీరు నవంబర్ 1 2 3 తేదీలలో కర్నూలు జిల్లాలోనూ, 4 5 తేదీలలో అనంతపురం జిల్లాలోనూ పర్యటిస్తారు

ఈ పర్యటన సందర్భంలో కమిషనుకు ముఖం వాజ్మయాలు ఇవ్వదలచిన వారు తమ విజ్ఞప్తులను గురించి తమ జిల్లాలోని పాఠశాల సముదాయాధికారి, హైదరాబాదు పబ్లిక్ గార్డెన్స్ భవనంలోని వెనుకబడిన తరగతులకమీషను కార్యదర్శికి తెలియజేయవచ్చు.

తూర్పుజర్మనీ గూఢచారులు బాన్ నుండి పరారీ

బాన్, అక్టోబరు 25 (ఎ.ఎఫ్.పి)

తూర్పుజర్మనీ గూఢచారులుగా పని చేసిన ఆరుగురు తమదేశస్థులే ఈ మధ్యకాలంలో పశ్చిమజర్మనీ పోయినట్టు పశ్చిమజర్మనీ ప్రభుత్వం నేడు ప్రకటించినది

వారందరూ తూర్పుజర్మనీకి తప్పించుకు పోయారు. వివరాలు లోగడనే ఈ విషయం ప్రకటించగా పశ్చిమత్వం నేడు ఒప్పుకొన్నది.

జాల్పాయిగురిలో ప్రధాని వ్యతిరేక ప్రదర్శన వార్తఖండన

న్యూఢిల్లీ, అక్టోబర్ 25 (పిటిఐ)

ప్రధాని ఇటీవల జల్పాయిగురి వెళ్ళినప్పుడు అక్కడ వ్యతిరేక ప్రదర్శన జరిగిందన్న వార్తను ఇక్కడ ప్రభుత్వ ప్రతినిధి నేడు ఖండించారు.

వ్యతిరేక ప్రదర్శన జరగనూ లేదు ప్రధాని పర్యటన కార్యక్రమాన్ని పంచేయించు కున్నదీ లేదు వాస్తవానికి నిర్ణీత సమయంకంటే అధిక కాలం ఆమె జల్పాయిగురిలో గడిపారు. అని ప్రతినిధి అన్నారు.

ప్రధాని స్థానిక బాయలకులతో మాట్లాడుతున్నప్పుడు కొందరు లోపలికి రావడానికి ప్రయత్నించడం పోలీసులు నెట్టడం వారిలో కొందరు రాళ్ళు రువ్వడం జరిగినట్టు తెలిసి ది. గుంపులోనివారు నినాదాలు చేసారు. అయితే అవి పోలీసు అధ్యాధికారులకు వ్యతిరేకం అని ఆయన చెప్పారు.

బొంబాయిలో విదేశ సంచార భవన్‌కు శంకుస్థాపన

ఉపగ్రహంద్వారా సమాచార ప్రసార కేంద్రం

బొంబాయి, అక్టోబర్ 25 (పి.టి.ఐ)

ఉపగ్రహం ద్వారా సమాచార ప్రసార సౌకర్యంలో అత్యంత ముఖ్యమైన అంశం టెలివిజన్ ప్రసారాలకు కూడా అవకాశం ఉండడమేనని కేంద్ర కమ్యూనికేషన్ల, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి డాక్టర్ రామ్‌సుభాగ్ సింగ్ నేడు ఇక్కడ చెప్పారు.

ఇక్కడ కొత్తగా నిర్మిస్తున్న విదేశ సంచార భవన్ నిర్మాణం ప్రారంభం సందర్భంగా పలకాన్ని ఆవిష్కరిస్తూ డాక్టర్ రామ్‌సుభాగ్ సింగ్ పై విధంగా చెప్పారు. ఉపగ్రహం ద్వారా సమాచార ప్రసారానికి ఇది స్థానిక కేంద్రం

కొద్ది సంవత్సరాల క్రితం టెలివిజన్ అంతర్జాతీయ ప్రసారాలకు వీలు కల్పించడం టెలివిజన్ స్థానం నిర్మించడంలో టెలివిజన్ స్థానంగా పని పొందుతున్నది. పేల మైళ్ళ దూరాన జరిగే సంఘటనలను కళ్ళారా చూస్తున్నట్టుగా ఇంటిలో కూర్చుని టెలివిజన్‌లో చూడగలుగుతున్నారు ఈ సౌకర్యంవల్ల వివిధ దేశాలలో సాంస్కృతిక సాంఘిక ఆర్థికరంగాల పై ప్రభావం తప్పక ఉంటుంది అని కేంద్ర మంత్రి చెప్పారు.

పూనా నుండి 80 కి.లో మీటర్ల దూరాన ఉన్న ఆర్వి కేంద్రం టెలిగ్రాఫ్ టెలిఫోన్: టెలెక్స్ సౌకర్యాల రూపంలో సమాచార ప్రసారం మాత్రమే కాకా అంతర్జాతీయంగా టెలివిజన్ ప్రసారాలను కూడా నిర్వహిస్తుందని ఆయన చెప్పారు.

వచ్చే సంవత్సరం నవంబర్ లో ఈ భవనానిర్మాణం పూర్తయినప్పుడు ఉపగ్రహం ద్వారా సమాచార ప్రసార కార్యక్రమాలకు భారతదేశంలో నాంది ప్రసాదన జరుగుతుందని ఆయన వివరించారు.

ఈ సందర్భంగా ఏర్పాటైన సభకు మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. వి. నాయక్ అధ్యక్షత వహించారు.

కాశ్మీర్ సమస్యపై సమితిలో పాక్ కుయత్నాల వైఫల్యం

జనరల్ అసెంబ్లీ సమావేశాలకు హాజరై తిరిగివచ్చిన మంత్రిబృందం వివరణ

న్యూఢిల్లీ, అక్టోబర్ 25 (పి. టి. ఐ)

కాశ్మీర్ సమస్యను అక్యరాజ్యసమితిలో ప్రస్తావనకు కొనిరావడానికి పాకిస్తాన్ కలతిలో ప్రయత్నించి విఫలమైనదని జనరల్ అసెంబ్లీ సమావేశాలకు భారత ప్రతినిధి వర్గం నాయకుడుగా హాజరైన విదేశాంగ శాఖ సహాయ మంత్రి శ్రీ బి. ఆర్. భగత్ నేడు తెలిపారు.

రామన్న చెలలో పాకిస్తాన్ ప్రవర్తన గురించి మనం జాగరూకులై ఉండాలని అయన అన్నారు. న్యూయార్క్ నుండి తిరిగి వచ్చిన శ్రీ భగత్ ఇక్కడ పత్రికా ప్రతినిధులతో మాటాడుతూ ఈ విధంగా చెప్పారు.

కాశ్మీర్ సమస్య సమితి పక్షులకు సమగ్ర కలిగిస్తున్నదని ఎవ్వరైనా సులభంగా గ్రహించవచ్చునని ఆయన చెప్పారు.

కాశ్మీర్ సమస్యను భద్రతామండలిలో లేదా జనరల్ అసెంబ్లీలోనో ప్రస్తావనకు కొనిరావడానికి పాకిస్తాన్ మళ్లీ యత్నించగలదని శ్రీ భగత్ అనుమానం వెలిబుచ్చారు.

అరబ్ ఇజ్రాయిల్ వివాదం

ఆసియా సమస్య పరిష్కారానికి జారింగ్ ఫార్ములా విజయవంతం కాగలదని సమితిలో పనిచేస్తున్న భారతీయ వ్యక్తి వెల్లడించినదని శ్రీ భగత్ చెప్పారు. అక్యరాజ్యసమితి విదేశాంగ మంత్రి చేసిన ప్రకటన సమస్య పరిష్కారానికి దోహదం కలిగేదిగా ఉందని తాను అభిప్రాయపడ్డారని చెప్పారు. దీనికి భిన్నంగా ఇజ్రాయిల్ విదేశాంగ మంత్రి ప్రకటన చేసినప్పుడు ఇలా ఉన్నప్పటికీ జారింగ్ ద్వారా అరబ్ ఇజ్రాయిల్‌తో చర్చలు జరపడానికి సంసిద్ధత ప్రకటించడం కన్న ఎక్కువ ఏమీ లేదని అన్నారు సమస్య పరిష్కారానికి ఇజ్రాయిల్ నిర్మాణాత్మకమైన ప్రతిపాదన ఏదీ తెలియచేయలేదని శ్రీ భగత్ అన్నారు.

వియత్నామ్ సమస్య విషయంలో కొన్ని పరిణామం ఏదో ఏర్పడబోతున్నదని సమితి వర్గాలలో గట్టి అభిప్రాయం ఉందని సంభాషణలు, సంప్రతింపులు జరుగుతున్నాయి కాని ఇవి ఫలితాలలో ఎవ్వరూ కూడా తమ పైకి రాని విధంగా తెలియడం లేదని శ్రీ భగత్ చెప్పారు.

పాక్ ఆరోపణల ఖండన

జనరల్ అసెంబ్లీలో పాకిస్తాన్ విదేశాంగమంత్రి ప్రసంగంలో చాలాభాగం జరుగాలని విపరీతం చెపారు.

ముధోల్కర్ నివేదిక ప్రచురణ నిలిపివేత: ఒరిస్సా హైకోర్టు తీర్పు

కటక్ అక్టోబర్ 25 (పిటిఐ)

మస్సిమ్ కోర్టు మాజీ న్యాయమూర్తి శ్రీ ముధోల్కర్ మన ప్రత్యేక న్యాయమూర్తిగా నియమించడాన్ని సవాల్ చేస్తూ జనతాంగ్రెస్ నాయకుడు శ్రీ హరేకృష్ణ మెహతాబ్ దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను ఒరిస్సా హైకోర్టు డివిజన్ బెంచ్ నేడు విచారణకు స్వీకరించారు.

ముధోల్కర్ వివేదికను ప్రచురించరాదని కూడా హైకోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించింది. అయితే నివేదికకుగాను విచారణకు దర్శించిన వధని పిటిషనర్లు చేసిన అభ్యర్థనను మాత్రం హైకోర్టు అంగీకరించలేదు.

కాంగ్రెస్ ప్రతిపక్షనాయకుడు శ్రీ బిజూపట్నాయక్ గత సంవత్సరం రాష్ట్రపతికి సమర్పించిన మెమొరాండంలో పై ఆరోపణల దర్యాప్తునకు కనుగుణంగా కొనసాగించడానికి శ్రీ ముధోల్కర్ మన ఒరిస్సా ప్రభుత్వం ప్రత్యేక న్యాయమూర్తిగా నియమించింది

మెమొరాండంలో ప్రస్తుత ముఖ్యమంత్రి శ్రీ నిరంజన్ పైన అయన అనుచరులపైన, మాజీ ముఖ్యమంత్రి శ్రీ హరేకృష్ణ మహతాబ్ శ్రీ నిరంజన్ పట్నాయక్ పైన ఆరోపణలున్నాయి

శ్రీ ముధోల్కర్ విస్తృతంగా 29న తన నివేదికను సమర్పిస్తూ శ్రీ మహతాబ్ విషయం లో మరికొంతదర్యాప్తు జరుగాలని విపరీతం చెపారు.

మానవతా దృక్పథాల ప్రాధాన్యం: రాష్ట్రపతి అభిభాషణ

న్యూఢిల్లీ, అక్టోబర్ 25 (పిటిఐ)

జాతియ ధ్యేయాలు మన మానవతా సంబంధాలకు ఎన్నడూ భంగకలిగించరాదన్న సందేశం ద్వారా సమతాలిన ప్రపంచానికి రవీంద్రనాథ్ టాగూర్ మహా తర సందేశం ఇచ్చారని డాక్టర్ జాకీర్ హుసేన్ నిన్న ఇక్కడ అన్నారు

అధికారంగా రాజకీయంగా, పారిశ్రామికంగా వ్యక్తులు సమాజాల వ్యక్తిగత ప్రతిపత్తి, సమానత, గౌరవం ప్రతి పరికపై అందరిమధ్య సహకారం అవసరం ప్రధానమని టాగూర్ ఉద్బోధించారని రాష్ట్రపతి అన్నారు.

60 లక్షల ఖర్చుతో నిర్మించిన "రవీంద్ర రంగశాల" (ఆరు బయలు నాటకశాల)కు ప్రారంభోత్సవం జరుపుతూ రాష్ట్రపతి పై విధంగా అన్నారు.

సబార్డినేటు లెజిస్లేషన్ కమిటీ సమావేశం

హైదరాబాదు, అక్టోబరు 25

సబార్డినేటు లెజిస్లేషన్ కమిటి సమావేశ హైదరాబాదు శాసనసభా భవనాలలోని "అయేస్" లాబీలో 1968 అక్టోబరు 31, నవంబరు మొదటి తేదీలలో ఉదయం 11గంటలకు జరుగుతాయి. 1968వసంవత్సరపు హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ చట్టంక్రింద చేసిన కొన్ని నియమనిబంధనలను యీ సమావేశ లో పరిశీలిస్తారు.

శాసన మండలి అధ్యక్షుని పర్యటన

హైదరాబాద్, అక్టోబర్ 25

ఆంధ్రప్రదేశ్ శాసనమండలి అధ్యక్షులు శ్రీ పిడతల రంగారెడ్డి, అక్టోబరు 25న తేదీన హైదరాబాదు నుండి గిద్దలూరు వెళ్తారు. 29వ తేదీన ఆంధ్రప్రదేశ్ శాసన మండలి అడ్ హాక్ కమిటీ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు. 31వ తేదీన తిరిగి గిద్దలూరు వెళ్తారు. నవంబరు 2న హైదరాబాదుకు చేరుకుంటారు.

హిందీభాషపై చర్చాగోష్ఠి

పూనా, అక్టోబర్ 25 (యు ఎన్ ఐ)

హిందీభాషపై రేపటినుండి ఇక్కడ ఐదురోజులపాటు జరిగేచర్చాగోష్ఠిలో హిందీయేతర రాష్ట్రాలకుచెందిన 40 మంది రచయితలు పాల్గొంటున్నారు పర్యోదయ వాయకులు శ్రీ అచ్యుత పట్వర్ధన్ ప్రారంభోత్సవం చేస్తారు.

శాసన మండలి అధ్యక్షుని పర్యటన

హైదరాబాద్, అక్టోబర్ 25

ఆంధ్రప్రదేశ్ శాసనమండలి అధ్యక్షులు శ్రీ పిడతల రంగారెడ్డి, అక్టోబరు 25న తేదీన హైదరాబాదు నుండి గిద్దలూరు వెళ్తారు. 29వ తేదీన ఆంధ్రప్రదేశ్ శాసన మండలి అడ్ హాక్ కమిటీ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు. 31వ తేదీన తిరిగి గిద్దలూరు వెళ్తారు. నవంబరు 2న హైదరాబాదుకు చేరుకుంటారు.

కేంద్ర జిలెన్స్ కమిషనర్‌గా సుబిమల్ దత్

న్యూఢిల్లి, అక్టోబర్ 25 (పి. టి. ఐ)

త్వరలో రిటైరై పోతున్న శ్రీ కటూరు శ్రీనివాసరావు స్థానంలో శ్రీ సుబిమల్ దత్‌ను కేంద్ర విజిలెన్స్ కమిషనర్‌గా నియమించారు.

శ్రీదత్ రాష్ట్రపతికి కార్యదర్శిగా పనిచేసి రిటైరైనారు. లోగడవివిధ రంగాలకు కార్యదర్శిగా కూడా పని చేశారు. ఇప్పుడు పశ్చిమ బెంగాల్ లో విజిలెన్స్ కమిషనర్‌గా ఉన్నారు.

బౌద్ధ సంఘాల సమాఖ్య ఏర్పాటుకు నిర్ణయం

బొంబాయి, అక్టోబర్ 25 (పిటిఐ)

దేశంలోని వివిధ బౌద్ధసంఘాలు నిర్వహిస్తున్న పాంఘిక విద్యా కార్యక్రమాలపై సమన్వయానికై అఖిలభారత సమాఖ్యను ఏర్పాటు చేయాలని నిన్న ఇక్కడ ముగిసిన బౌద్ధ మహాసభ నిర్ణయించినది.

నేడే చూడండి
ప్రత్యేక మార్నింగ్ షో
ఉదయం 10-30 గం
పట్టుకుంటే పదివేలు
కా: గుమ్మడి, చలం, సత్యనారాయణ, భారతి, గీతాంజలి, వగైరా
రాజేశ్వర్ - సికింద్రాబాద్

నేడే చూడండి
ప్రత్యేక మార్నింగ్ షో
ఉదయం 11-30 గం
పట్టుకుంటే పదివేలు
కా: గుమ్మడి, చలం, సత్యనారాయణ భారతి, గీతాంజలి, వగైరా
కమల్ - హైద్రాబాద్

RAHAT MAHAL ENGLISH HOUSE
ఫోన్: 32

ప్యారడైజ్ సినిమా

నేడే ప్రారంభం

ఒక వారం మాత్రమే

2,000,000 డాలర్ల తర్వాత, అకస్మ అకని తర్వాత: తుపాకులు బాలికలు వీటన్నిటని ప్యారిస్‌లో సుందర స్పెయిన్ చిత్రీకరించ బడినవి.

కాడ్స్లంట్- హెలెమ్ టెప్ చిత్రం.

నేడు 4 ఆటలు:

12-30, 3-30, 6-30, 9-30

నేడే చూడండి

"ప్రిన్స్ ఆఫ్ పావర్" ఆధారంగా చిత్రీకరించిన అత్యుత్తమ చిత్రం

ప్రసాద్ ప్రొడక్షన్స్

రాజా ఔర్ రంక్

(ఈస్ట్‌మన్ కలర్)

వంటిప్ కుమార్ నాశమ కుమ్‌కుమ్, మహేష్‌కుమార్.

నిర్మాత ఎల్.వి. ప్రసాద్ దర్శకుడు కె. ఏ. అత్మ

సంగీతం లక్ష్మీకాంత్ ప్యారెలాల్

మనోహర్-సికిందరాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30

రాజశ్రీ పిక్చర్స్ రిలీజ్-

జయప్రదమైన 8వ సంయుక్త వారం

కమల్ హైదరాబాద్ రోజు 3 ఆటలు 2-30, 6-00, 9-30 మరియు లక్ష్మి వరంగల్

చిత్రాణి సికిందరాబాద్ నాగేశ్వర్ కొత్తగూడెం దివ్యదత్త

6మాసాల విదేశపర్యటన తర్వాత ఇండియాకు తిరిగి వచ్చారు

THE GREAT SORCAR

సర్కార్

అమెరిండియా మ్యూజిక్ (కాగెన్ (పెగుటూరు)

మొట్ట మొదటి అద్భుతుడు: తిరిగి హైదరాబాద్‌కు వచ్చారు

సర్కార్

(కొద్ది రోజులు మాత్రమే)

రవీంద్రభారతి

రోజూ 7 గంటలకు

పద్మశ్రీ పి.సి. సర్కార్

పూర్తి వాద్యబృందంతో

ముందుగా మీ సీట్లు రిజర్వు చేసుకోండి

ఉదయం: 7-00నుండి 12-00 గంటలు

మధ్యాహ్నం: 4-00నుండి 7-00గంటలు

నేడే చూడండి నేడే చూడండి

విజయవంతమైన 5వ సంయుక్త వారం

నవభారతి చిత్రము

నడమంత్రపుసిరి

నిర్మాత పాలసుబ్బరావు, వందనం

దర్శకుడు తాతినేని రామారావు

లత (ఎయిర్ కూల్డ్) నాంపల్లి

అజంతా సికింద్రాబాద్

రామా-వరంగల్

రోజూ 3 ఆటలు 2-30, 6-00, 9-30

ఉషా రిలీజ్-

8వ సంయుక్త వారం

రోజూ 3 ఆటలు; 2-30, 6-00, 9-30

ప్రతిమా ఫిల్మ్స్

నేనే మొనగాణ్ణి

అశోక్-హైదరాబాద్

శాంతినే కోరితే బేషరతుగా విమాన దాడుల విరమణ

జాన్సన్‌కు అవకాశాలుకూడా ఉన్నట్టు హనోయ్ ప్రతినిధి ప్రకటన

పారిస్, అక్టోబర్ 25 (రాయిటర్)

ఉత్తర వియత్నామ్‌పై విమాన దాడులను బేషరతుగా నిలివేయాలని జాన్సన్ నిజంగా వాంఛిస్తే దానిని ఆదరించడానికి పలు అవకాశాలు ఉన్నాయని హనోయ్ ప్రతినిధివర్గ నాయకుడు ఎమ్ వాన్ థియా అన్నారు.

ఆ అవకాశాల సంగతి జాన్సన్‌కు కూడా తెలుసునని గత రాత్రి ఇక్కడ పత్రికా విలేకరుల ప్రశ్నలకు సమాధానమిస్తూ ఆయన చెప్పారు.

పారిస్ చర్చలు ముందుకు పోగడానికిగాను అమెరికా కొన్ని ప్రతిపాదనలు చేసినట్టు వచ్చిన వార్తల గురించి ప్రస్తావించగా, "జాన్సన్ చే ఆ విషయం అడగండి" అని ఆయన సమాధానం ఇవ్వకుండా తప్పుకున్నారు.

నిజంగా శాంతిని కోరితే ఉత్తర వియత్నామ్ విమాన దాడులను బేషరతుగా విరమించి తీరవలసినదే. అవసరాలు దానికి ఇప్పటికే అలవ్యమైనవి అయితే అవసరాలు చేయకపోవడంకంటే అలవ్యంగా చేయడమైనా మెరుగు కాబట్టి ఇప్పటికైనా అమెరికా ఆ దాడులను విరమించాలని ఆయన అన్నారు.

అమెరికా బాంబుల వర్షం కురిపిస్తూ చేసిన తెర చర్చలకు అంత చొరవానిగా పరిణమించినది. వేటికి ఎన్నో అమెరికన్ విమానాలు దాడిజరుపుతున్నాయి. అని కురిపించే బాంబుల వర్షంవల్ల చర్చలకు తెరవటం పొగలో మరేమీ కనిపించడం లేదని థియా చెప్పారు.

నాలుగు విమానాల కూల్చివేత

హాంకాంగ్: ఉత్తర వియత్నామ్‌పై దాడి జరిపిన విమానాలలో మరి నాల్గింటిని గత మంగళ బుధవారాలలో కూల్చివేసినట్టు హనోయ్ ప్రకటించినది.

హనోయ్‌తో అమెరికా రహస్య సంప్రతింపులు: జాన్సన్ ధ్రువీకరణ

దాడులవిరమణకు ప్రతిష్టంభనను తొలగించడానికి యత్నిస్తున్నట్టు వివరణ

వాషింగ్టన్, అక్టోబర్ 25 (ఎపి)

ఉత్తర వియత్నామ్‌పై అమెరికన్ బాంబుదాడుల విరమణకు అవరోధంగా ఉన్న రెండు ప్రధాన సమస్యలను అధిగమించడానికి పరిష్కారమార్గం అంత చిక్కదంగేదని వార్తలు తెలియచేస్తున్నప్పటికీ, వియత్నామ్‌లో శాంతిస్థాపనకు దారితీసేవిధంగా ప్రతిష్టంభనను పరిష్కరించడం ఇప్పటికైనా సాధ్యమేనని ప్రెసిడెంట్ జాన్సన్ విశ్వసిస్తున్నారు.

"పరిష్కారమార్గం కనుగొనడానికి మేము అత్యంత శ్రద్ధతో, చిత్తశుద్ధితో ప్రయత్నిస్తున్నాము" అని జాన్సన్ సన్నిహితులగోష్ఠిలో చెప్పారు.

అమెరికా, ఉత్తర వియత్నామ్ మధ్య రహస్యంగా సంప్రతింపులు జరుగుతున్నాయనికూడా జాన్సన్ ధ్రువపరిచారు.

ఉత్తరవియత్నామ్‌తో అమెరికా ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతున్నదని ఇరు దేశాలమధ్య సంప్రతింపులకు ఈ దశలో కష్టమేమీ లేదని ఆయన చెప్పారు.

ఉత్తర వియత్నామ్‌తో జరుపుతున్న సంప్రతింపులను రహస్యంగా ఉంచవలసిన అవసరాన్ని నొక్కి చెబుతూ, పరిష్కారానికి అవరోధ కల్పిస్తున్న విషయాలను పేర్కొనడానికి జాన్సన్ నిరాకరించారు.

అమెరికా దాడులను విరమించినట్టయితే అనిశ్చితిని తాము అవకాశంగా ఉపయోగించుకోలేమని ఉత్తర వియత్నామ్ వాగ్దానంతోపాటు జాన్సన్ ఇంకా యత్నిస్తున్నారని అధికారవర్గాలవారు ఇష్టాగోష్ఠి సంభాషణలలో చెప్పారు.

పారిస్ శాంతిచర్చలలో దక్షిణవియత్నామ్ ప్రభుత్వానికి వియత్ కాంగ్‌కు ప్రాతినిధ్యం ఇచ్చే విషయం లోకూడా ఇంకా అంగీకారం కుదరలేదని వారు అన్నారు.

వియత్నామ్‌లో యుద్ధవిరమణకు వాంఛగా బాంబుదాడులకు వ్యతిరేకత దానికై వాషింగ్టన్ రహస్యపరిశీలన తయారుచేసినట్టు పారిస్‌లో వార్తలు వెలువడడానికిముందుగా ప్రెసిడెంట్ జాన్సన్ తన అభిప్రాయాలను విలేకరుల గోష్ఠిలో ప్రకటించారు.

ప్రధాని పాట్నాకు ఆగమనం

పాట్నా, అక్టోబర్ 25 (పి.టి.ఐ)

సిలిగురినుండి ప్రధాని ఇందిరాగాంధీ నేడు ఉదయం 10-30 గంటలకు ఇక్కడికి వచ్చారు. విమానంలో వియనినూ బీహార్ ఉత్తర ప్రాంతాలలో వరద బీభత్సానికి గురిఅయిన ప్రాంతాలను ప్రధాని తిలకించారు.

వరదనీరు తొలగినదనీ, అయితే పంటలకు కలిగిన నష్టం అపారమైనదని ప్రధాని అన్నారు.

ప్రధాని వెంట కేంద్రపరిశోధన శాఖ సహాయమంత్రి శ్రీ పిద్దేశ్వర ప్రసాద్, బీహార్ గవర్నర్ పలహారాలైన శ్రీ ఎమ్. ఎస్. రావు శ్రీ డి. బి. ఆనంద్ కూడా ఉన్నారు.

బీహార్ గవర్నర్ శ్రీ నిత్యానంద కను గో అసెంబ్లీ స్పీకర్ శ్రీ దరోగ్‌లాల్ మండలి శాసనమండలి ఉపాధ్యక్షుడు, తదితర ప్రముఖులు ప్రధానికి స్వాగతమిచ్చారు.

విమానాశ్రయంవద్ద చేరిన ప్రజానీకం "ఇందిరాగాంధీకి జై" అని నినాదాలు చేశారు.

ప్రధాని రాజభవనకు వెళ్ళారు.

సోవియట్ మంత్రితో డూబ్చెక్ చర్చలు

ప్రాగ్, అక్టోబర్ 25 (డి.పి.ఎ)

ఉభయ దేశాలకూ ఆసక్తికల విషయాలపై సోవియట్ విదేశాంగ ఉపమంత్రి కుజ్నెట్సోవ్‌తో నిన్నటి రోజు కమ్యూనిస్టుపార్టీ నాయకుడు డూబ్చెక్ నిన్న చర్చలు జరిపారు.

సోవియట్ మంత్రివర్గ ప్రతినిధితో జరిపిన ఆదర్శాల వినిమయం మాత్రం చెకోస్లొవాకియా వార్తాసంస్థ సెటిలా వెల్లడించలేదు.

బి. ఆర్. భగత్ న్యూయార్క్ నుండి తిరిగి రాక

న్యూఢిల్లీ, అక్టోబర్ 25 (పి.టి.ఐ)

ఐక్యరాజ్య సమితి సర్వప్రతినిధి సభలో భారత ప్రతినిధి వర్గానికి నాయకత్వం వహించిన విదేశ వ్యవహారాల సహాయ మంత్రి శ్రీ బి. ఆర్. భగత్ నేడు ఉదయం ఇక్కడికి తిరిగి వచ్చారు.

ఉథాంట్‌తో దినేష్ సింగ్ సమావేశం

ఐక్యరాజ్యసమితి, అక్టోబర్ 25 (పిటిఐ)

భారత వాణిజ్యశాఖ మంత్రి శ్రీ దినేష్‌సింగ్ నిన్న ఉదయం ఐక్యరాజ్య సమితి ప్రధానకార్యదర్శి ఉథాంట్‌ను కలుసుకున్నారు.

ఐక్యరాజ్యసమితి వాణిజ్యాభివృద్ధి మహాసభ నివేదికను ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీకి సమర్పించడానికి శ్రీ దినేష్‌సింగ్ ఇక్కడికి వచ్చారు. శ్రీ దినేష్‌సింగ్ అనుమోసభ అధ్యక్షులుగా ఉన్న సంగతి పాఠకులకు విదితమే. అక్టోబర్ 28వ తేదీనాడు ఆయన ఈ నివేదికను సమర్పిస్తారు.

అప్సర

లాల్ దర్వాజ, హైదరాబాద్

నేడు, రేపు

ఉ. 11-30 గంటలకు ప్రత్యేక ఆట

ఆ మె ఎవరు?

జగ్గయ్య, జయలలిత, వాణిశ్రీ

TIVOLI

TODAY 3 SHOWS 3.30, 6.30, 9.30 P.M.

5వ దిగ్విజయ వారం

చూచిన వాళ్ళంతా మళ్ళీ మళ్ళీ చూడాలని వస్తున్నారు

JAMES BOND DOES IT EVERYWHERE!

"THUNDERBALL"

రోజూ 3ఆటలు: 3-30, 6-30, 9-30

13వ సంయుక్త వారం

కడుపుబ్బ నవ్వించే పాటి లేని హాస్యరస చిత్రం

జి. పి. సిప్పీస్

బ్రహ్మచారి

(ఈస్ట్‌మన్ కలర్)

షమ్మీకపూర్ రాజశ్రీ, ప్రాణ్, ముంతాజ్, రుమల్, మోహన్ చోటి, జానియర్ మహానగర్.

దర్శకత్వం: భప్పిసోని సంగీతం: శంకర్ జైకిషన్

జమరుద హైదరాబాద్ మినర్వా సికిందరాబాద్

రోజూ 3 ఆటలు: 8-00, 6-30, 9-30

రమేష్ నిజామాబాద్ సాదియా పొరంగాబాద్

తీరంధాజ్ గుల్బర్గ శారద వాడేడ్

రాజశ్రీ పిక్చర్స్ (పై) లిమిటెడ్ రిలీజ్

దిగ్విజయమైన 20వ సంయుక్త వారం

రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30



దీపక్ హైదరాబాద్ సెలెకు బోలారం ఫాస్కర్ నల్లొండ

10వ సంయుక్త వారం

ఆదుర్తి సుబ్బారావు సమర్పించు బాబూ మూవీస్

"ఉండమ్మా బొట్టుపెడతా"

జ్ఞానసుందరం వ్రాసినదు. కె. విశ్వనాథ్ ఛాయాగ్రహణం: కె. వి. మహాదేవన్

బసంత్-హైదరాబాద్ రాజేశ్వర్-సికిందరాబాద్

రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30

శ్రీ దుర్గాకళామందిర్-వరంగల్ పిక్చర్ ప్యాలెస్ నిజామాబాద్

అంజలి పిక్చర్ ప్యాలెస్-ఖమ్మం మెట్

9వ సంయుక్త వారం

కన్నుల పండువైన నృత్యాలతో వినోదాన్నిచ్చే చిత్రం



సాగర్ హైదరాబాద్ అలంకార్ సికిందరాబాద్

రోజూ 3ఆటలు: 2-30, 6-00, 9-30

రాజరాజేశ్వరి-వరంగల్ శ్రీనివాస్-ఖమ్మంమెట్

విజయరిలీజ్-

31నకోయంబత్తూరు జవుళి మిల్లులు తెరవ నిశ్చయం

కోయంబత్తూర్, అక్టోబర్ 25 (యు.ఎన్.ఐ.)

కోయంబత్తూరులో మూతపడినజవుళి మిలులను తిరిగి ప్రారంభింపజేయడంలో మద్రాసు ప్రభుత్వ పై వల్యంపట్ల నిరసనగా ఈనెల 31వ తేదీన ఒక రోజు సమ్మె చేయాలని నిన్న రాత్రి జరిగిన జవుళి మిలు కార్మిక సంఘం సంయుక్త కార్యాచరణ మండలి సమావేశంలో నిర్ణయించారు.

హిందీ మజ్దూర్ సభ, ఏ.ఐ.టి.యు.సి, మార్క్సిస్టు కార్మిక సంఘాలు, మార్క్సిస్టులలో తీవ్రవాదులకు చెందిన కార్మిక సంఘాల ప్రతినిధులు ఈకార్యాచరణ మండలిలో సభ్యులు.

ఐ.ఎన్.టి.యు.సికి చెందిన కార్మిక సంఘాల ప్రతినిధులు అధికార పార్టీయైన డి.యం.కెకు చెందిన కార్మిక సంఘాల ప్రతినిధులు ఈ మండలిలో లేరు.

మూతపడిన జవుళిమిలులు తిరిగి ప్రారంభించేట్టు మద్రాసు ప్రభుత్వం లోగడ ఇచ్చిన హామీని నిలుపుకోలేకపోయినందుకు సంయుక్త కార్యాచరణ మండలి విమర్శించింది.

కల్వల ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేయడానికి నిధులు

హుజూరాబాద్, అక్టోబర్ 25

హుజూరాబాద్ తాలూకాలోని కల్వల ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేయడానికి పంచాయతి సమితి ఇటీవల 75 వేల రూపాయలు మంజూరుచేసినది.

ఈ తాలూకాలో కరువు సహాయక కార్యక్రమాలలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.

ఇటీవల శ్రీ పి. జగార్జనరెడ్డి అధ్యక్షతన జరిగిన పంచాయతి సమితి సర్వసభ్య సమావేశంలో పై విధంగా నిర్ణయించారు. కోరపల్లి గ్రామంలో చెరువు మరమ్మతునకు 40 వేల రూపాయలు కేటాయించారు. పాత బావులను లోతుగా త్రవ్వడానికి రుణాలుగా పంపిణీ చేయడానికి 8 వేల 4 వందలు, పడగాలికి పంటలు దెబ్బతిన్న ప్రాంతాలలో రైతులకు ఆసాంకాల రుణాలుగా ఇచ్చుటకు పదివేల రూపాయలు, రోడ్ల నిర్మాణానికి 7 వేలు, మంచినీటి బావుల త్రవ్వడానికి 5 వేల నీడు వందల రూపాయలు మంజూరు చేసారు.

కరువు పనులకై ప్రభుత్వం కేటాయించిన ఈ నిధులను నవంబర్ వెలాఖరులోగా వినియోగించుకోవలసి ఉంటుందని బాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ తెలియజేసారు.

కానిన పశువుడు శ్రీ పోల్సాని నరసింగరావు ప్రపంచిమ్రాష్ట్రపు మంజూరు చేసిన ధనాన్ని పద్ధతిగా వినియోగం చేయాలని జాగ్రత్తగా వ్యయం చేయాలని విజ్ఞప్తి చేసారు.

ఫరక్కా విషయంపై చర్చలకు పాకిస్తాన్ అంగీకారం

న్యూఢిల్లీ, అక్టోబర్ 25 (పిటిఐ)

ఫరక్కా బ్యారేజి గురించి కార్యదర్శుల స్థాయిలో చర్చలు జరపాలనే ప్రతిపాదనకు పాకిస్తాన్ అంగీకరించడం పట్ల న్యూఢిల్లీలో అధికారవర్గాలవారు హర్షం ప్రకటించారు.

మనంచేసిన సూచనలలో కొన్నిటిని మాత్రమే పాకిస్తాన్ అంగీకరించింది పాంగేకి విషయాలను పరిశీలించేనిమిత్తం తూర్పు పాకిస్తాన్‌లోని కొన్ని ప్రాజెక్టులను మన ఇంజనీర్లు సందర్శించే అవకాశ కల్పించాలనే సూచనపై పాకిస్తాన్ పొసంపహించినదని అధికార వర్గాలవారు చెప్పారు.

తూర్పు పాకిస్తాన్ ప్రాజెక్టుల సందర్శనకు పాకిస్తాన్ అంగీకరించేవరకూ కార్యదర్శుల స్థాయి సమావేశం ఏర్పాటుకు మన ప్రభుత్వం తనకు తానుగా ఎట్టి చర్చలు గైకొనకపోవచ్చని తెలుస్తున్నది.

కార్యదర్శుల స్థాయి సమావేశం న్యూఢిల్లీలో జరపాలని మన ప్రభుత్వం సూచించగా, ఇస్లామాబాద్‌లో జరపాలని పాకిస్తాన్ సూచించినది.

మన సూచనలకు గత వారాంతంలో పాకిస్తాన్ సమాధానం పంపినది.

గంగా నదీజలాల పంపిణీపై మంత్రుల స్థాయిలో చర్చలు జరపాలనే పట్టుదలను పాకిస్తాన్ విడనాడడ మొట్టమొదటి హర్షదాయకమైన విషయమని అధికార వర్గాలవారు చెప్పారు.

యెమెన్ రాజధాని సమీపాన పోరాటం

ఏడెన్, అక్టోబర్ 25 (ఎ.పి)

యెమెన్ రాజధాని సనాకు ఈశాన్యదిశలో 64 కిలోమీటర్ల దూరానగల బాదార్ ప్రాంతంలో రిపబ్లిక్ ప్రభుత్వ సేనలకూ రాజుకు అనుకూలురైన సైనికులకూ భీషణ పోరాటం జరుగుతున్నది.

రాచరిక వ్యవస్థకు అనుకూలమైన సేనలపై రిపబ్లిక్ సేనలే దాడులు జరుపుతున్నట్టు ఏడెన్ వచ్చిన వారు చెప్పారు.

యెమెన్ రాజధాని సనాపై రాచరిక సైన్యాల దాడులను అరికట్టే నిమిత్తం ప్రధాని హసన్ అలీ అమీర్ ఆ సైన్యాన్ని నడుపుతున్నట్టు అధికార వర్గాలవారు చెప్పారు.

Printed by K. R. Pattabhiram, B.A. for the Proprietors of the Deccan Chronicle Press, 36, Sarojini Devi Road Secunderabad Managing Editor & Publisher: K. R. Nandagopal L.M.E.E. Editor: Gora Sastry.

నేడే చూడండి

పద్మగౌరి పిక్చర్స్

బాగ్దాద్ రహస్యం

దర్శకత్వం... యోగానంద్

సంగీతం: T.V. రాజు. రచన: సముద్రాల (జూ)

ఒకే పర్యాయం

నవరంగ్ హైదరాబాద్ బాలాజీ చిత్రమందిర్ ముషీరాబాద్ అంజలి సికింద్రాబాద్

ఆదివారం వరకు రోజూ 4 ఆటలు: 10-30, 2-15, 6-00, 9-30

మరియు నవీన్-వరంగల్ అశోక్-నిజామాబాద్ సుందర్-ఖమ్మంమెట్

దివ్యదత్త-